## బుధవారం ఢిల్లీలో నిరసన తెలుపుదాం...

మొదటి పేజి తరువాయి

దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఎంపీలకు జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని చెప్పారు. వినుకొండలో జరిగిన హత్యను చూస్తే... రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఈ హత్య అని చెప్పారు. తన సొంత పార్లమెంట్ నియోజకవర్గం, తన తండ్రి పెద్దిరెడ్డి శాసనసభ నియోజకవర్గంలో ఎంపీ మిథున్ రెడ్డిపై దాడులు చేశారని జగన్ తెలిపారు. పోలీసులతో ముందే ప్లాన్ చేసి దాడులు చేశారని చెప్పారు. ఏపీలో రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామని చెప్పారు. మంగళవారం నాటికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు ఢిల్లీకి వస్తారని... బుధవారం ఢిల్లీలో నిరసన తెలుపుదామని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలను దేశ ప్రజలకు వివరిద్దామని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ దారుణాలను పార్లమెంటు, దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఢిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమాలకు సంబంధించి ఒక్కో ఎంపీకి ఒక్కో బాధ్యత అప్పగించాలని ఆదేశించారు. ఎంపీలంతా వెంటనే ఢిల్లీకి వెళ్లే పనిలో ఉండాలని చెప్పారు.

## సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు ఆర్థిక సాయం

మొదటి పేజి తరువాయి

'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించారు. సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించేందుకు ఈ కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారు. సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు. అంతకుముందు, సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. డీఎస్సీ పరీక్షలు ముగియగానే గ్రూప్ 2, 3 పరీక్షలు నిర్వహిస్తే తమకు ప్రిపేర్ కావడానికి సమయం లేకుండా ఉంటుందని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారని, దీంతో డిసెంబర్ నెలకు వాయిదా వేసినట్లు చెప్పారు. తెలంగాణ యువత ఆశలను నెరవేర్చుతున్నామని చెప్పడానికే తాను, తన మంత్రులు.. కలిసి మీతో సమావేశమయ్యామన్నారు. సింగరేణి సంస్థ సహకారంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. నిరుద్యోగుల బాధలు తమకు తెలుసునని... ఏళ్ల తరబడి వారు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్నారన్నారు. అందుకే తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్లు చెప్పారు. టీజీపీఎస్‌ను పునర్వ్యవస్థీకరించినట్లు చెప్పారు. పరీక్షలు మాటిమాటికి వాయిదా వేయడం సరికాదన్నారు.

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు... ఏపీ-ఒడిశా మధ్య నిలిచిన రాకపోకలు

మొదటి పేజి తరువాయి

నదులు, వాగులు ఉప్పొంగుతున్నాయి. రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ ప్రకటించింది. ఇవాళ కూడా ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాలను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఎగువన కూడా వర్షాలు కురుస్తుండడంతో శబరి నదితో పాటు, పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏపీ-ఒడిశా మధ్య ఉన్న 316 జాతీయ రహదారిపై పలు చోట్ల గండ్లు పడ్డాయి. చింతూరు-కల్లేరు గ్రామాల మధ్య గండ్లు పడడంతో ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత అధికారులను అప్రమత్తం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అధికారులందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లోనూ క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు. సహాయ చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలు ఉపయోగించాలని అచ్చెన్నాయుడు సూచించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించేలా సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. వాయుగుండం కొనసాగుతున్నందున, మత్స్యకారులెవరూ సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. అటు, హోంమంత్రి అనిత వర్షాలపై విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. ఆయా జిల్లాల్లో వర్షాల ప్రభావం, ఇతర పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, అల్లూరి జిల్లాలో ఏడు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. జిల్లా కలెక్టర్ సూచనలతో వరద ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ఆహారం, వైద్య సదుపాయాలు, మౌలిక వసతుల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డనే సాక్ష్యం : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

మేడిగడ్డ బ్యారేజీనే సాక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడిన అనంతరం మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఉన్న ప్రస్తుత పరిస్థితిపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. మేడిగడ్డ కొట్టుకు పోయిందని.. కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగ పాలైందని చెప్పి చిల్లర మాటలు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ సిగ్గుతో తల దించుకోక తప్పదు. మేము మొదటి నుండి ఒక్కటే చెప్పినం.. అక్కడ జరిగింది చిన్న విషయమే పెద్దది కాదని చెప్పాము. ఈ రోజు ప్రాణహిత, గోదావరి నుంచి వరద నీరు వచ్చిన కూడా తట్టుకొని మేడిగడ్డ నిలబడటమే కాళేశ్వరం ప్రాజెక్ట్ యొక్క గొప్పతనానికి సాక్ష్యమని చెప్పక తప్పదు. మేడిగడ్డను త్వరలో సందర్శిస్తాం.. విజువల్స్ తీసుకు వచ్చి ప్రజలకు వివరంగా చెప్తామని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎక్స్ అఫీషియల్ హ్యాండిల్‌లో 'కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు.. నిండు కుండలా మేడిగడ్డ బ్యారేజీ' అంటూ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద వీడియోను పోస్టు చేసిన సంగతి తెలిసిందే. 'మేడిగడ్డ బ్యారేజీ మొత్తం కుంగిపోయింది. కాళేశ్వరం కొట్టుకుపోయింది అని కాంగ్రెస్ పార్టీ, వందల కొద్దీ యూట్యూబ్ చానెళ్లు నెలల పాటు దుష్ప్రచారం చేసినా.. వాళ్ల కుళ్లు, కుతంత్రాలను కడిగేస్తూ లక్షల క్యూసెకుల వరద నీరు నేడు మేడిగడ్డ వద్ద ప్రవహిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేని సన్నాసులు ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార. కేసీఆర్‌పై, కాళేశ్వరం మీద బురదజల్లే ప్రయత్నం ఎవరు చేసినా చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయం. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ నిన్న పోస్టు చేశారు.

## పన్నులు కట్టే ప్రాంతంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంటుంది

మొదటి పేజి తరువాయి

నిరసనలను అణచివేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో డిసెంబర్ 3, 2023 ఫలితాలను చూశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నోవా హోటల్‌లో జరుగుతున్న కమ్మ గ్లోబల్ సమ్మిట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గత ఏడాది ఏపీలో చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో హైదరాబాద్‌లో నిరసనలు వద్దని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి కమ్మ గ్లోబల్ సమ్మిట్‌లో స్పందించారు. అమెరికాలోని వైట్ హౌస్ వద్ద తెలంగాణ కోసం నిరసనలు తెలుపవచ్చునని... కానీ ఏపీలోని అక్రమ అరెస్టులపై మాత్రం హైదరాబాద్‌లో నిరసన తెలపనీయలేదని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. నిరసన ప్రాథమిక హక్కు... కానీ ఏపీలో అక్రమ అరెస్టులపై తెలంగాణలో నిరసనలు తెలపాలనుకుంటే అడ్డుకున్నారని... ఇదే వారి (బీఆర్ఎస్ ప్రభుత్వం) పతనానికి దారి తీసిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన ఒక పద్ధతి అన్నారు. నిరసన తెలియజేస్తే నిర్బంధిస్తామంటే దాని ఫలితాలు డిసెంబర్ 3న చూశారన్నారు. కమ్మ సంఘానికి గత ప్రభుత్వం 5 ఎకరాల భూమి ఇచ్చినట్లే ఇచ్చి లిటిగేషన్ పెట్టినట్లుగా తనకు తెలిసిందని, కానీ అవన్నీ పరిష్కరించి, అక్కడ భవనం కట్టుకోవడానికి కమ్మ సంఘానికి అనుమతి ఇస్తామన్నారు.

## రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజావ్యతిరేకతను కూడగట్టుకుంటోందన్నారు. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో చాలా అవినీతి జరుగుతోందన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తోందన్నారు. ప్రజావాణి వినిపించడంలో బీజేపీ కృషి చేస్తుందన్నారు. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలన్నారు. 1365 గ్రూప్ 3 పోస్టులను 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇవ్వాలన్నారు.

# చంద్రబాబుకు క్షమాపణలు.. ఇలా చేయొచ్చా?!

మొదటి పేజి తరువాయి

గతంలో వైసీపీ సర్కారు చెప్పినట్టు వ్యవహరించామని.. తమను క్షమించాలని చంద్రబాబును వారు వేడుకున్నారు. తాజాగా ఏపీ పోలీసు అధి కారుల సంఘం నేతలు టీడీపీ కార్యాలయానికి వచ్చారు. ఈ సమయంలో పార్టీ సీనియర్ నాయకులు మాత్రమే ఉన్నారు. ఈ సమయంలో వారు ఓ వినతి పత్రాన్నివారికి అందించారు. చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్మెంట్ ఇప్పించాలని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. గతంలో కొందరు ఉన్నతాధి కారులు తమపై ఒత్తిళ్లు తెచ్చారని. తాము విధి నిర్వహణలో నిష్పక్ష పాతంగా పనిచేసుకునే వాతావరణం గత ప్రభుత్వం కల్పించ లేదన్నారు. అందుకే.. అలా ప్రవర్తించాల్సి వచ్చిందన్నారు. తమకు టీడీపీపై ఎలాంటి ద్వేషం లేదన్నారు. గత పరిణామాల కారణంగా ఇప్పుడు చింతి స్తున్నామని.. అందుకే చంద్రబాబుకు క్షమాపణలు చెప్పుకొనేందుకు వచ్చామని వివరించారు. తమను పెద్దమనసు చేసుకుని క్షమించాలని కోరుతున్నామని అన్నారు. ముఖ్యంగా వైసీపీ హయాంలో ఉన్న డీజీపీ(ఎవరనేది చెప్పలేదు) కారణంగా.. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని.. అయిన దానికీ కాని దానికీ టీడీపీ




నేతలను టార్గెట్ చేయాలని తమకు టార్గెట్ పెట్టారని అన్నారు. అందుకే.. కొన్ని కొన్ని సందర్భాల్లో తాము రూల్స్‌ను పక్కన పెట్టి %-%తప్పులు%-% చేయాల్సి వచ్చిందన్నారు. తమకు గత ప్రభుత్వం పావులుగా వాడుకుందన్నారు. ఇప్పుడు ఎంతో చింతిస్తున్నామని తెలిపారు. తమకు క్షమించగల మనసు చంద్రబాబుకు ఉందని అభిప్రాయపడుతున్నామన్నారు. త్వరలోనే చంద్రబాబును కలిసి.. ఆయనకే తమ క్షమాపణలు చెబుతామని అన్నారు. పోలీసు అధికారుల సంఘం గతంలో తప్పులు చేసిందా చేయలేదా? అనేది పక్కన పెడితే.. అప్పుడైనా.. ఇప్పుడైనా.. ఇలా రాజకీయ పార్టీ కార్యాలయానికి వచ్చి వినతి పత్రం ఇచ్చి.. వేడుకునే సంప్రదాయం ఎక్కడా లేదు. అసలు రాజకీయాలకు అతీతంగా ఉంటామని ఖాకీ వేసుకునేముందే ప్రమాణం చేస్తారు. దీనిని బట్టి.. మరి వైసీపీ హయాంలో వారు ఆ పార్టీతో అంటకాగడం.. ఒక తప్పయితే.. ఇప్పుడు నేరుగా టీడీపీ కార్యాలయానికి వచ్చి.. - క్షమాపణలు - కోరడం.. ఎలా చూడాలి. అసలు ఏపీలో పోలీసు వ్యవస్థ ఎటు పోతోంది? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రజలకు విశ్వసనీయత ఎలా ఇస్తారు? అనేది మరో ప్రశ్న. ఏదేమైనా.. అప్పుడు వైసీపీ మాట విన్నారు. ఇప్పుడు టీడీపీ మాట వింటారు.. మరి ప్రజల మాట ఎప్పుడు వింటారు? ప్రజలు కడుతున్న పన్నులతో వేతనాలు దండుకుంటున్న దండధరులు.. ఇలాగేనా ప్రవర్తించేది?!! ఒక్కసారి ఆత్మ విచారణ చేసుకుంటే ఎవరు ఎవరికోసం పనిచేస్తున్నారో తెలుస్తుంది.

# జనంలోకి జగన్.. భరోసా దక్కినట్లేనా ?

మొదటి పేజి తరువాయి

ఆయన అధికారంలో ఉన్నప్పుడు అంతా పరదాల మాటున ఉండేవారు. ఆయన సభలు అలాగే జరిగేవి. జగన్ ని దగ్గరగా చూసేందుకు ఎవరికీ చాన్స్ లేదు. అలా గగన విహారం చేసి వచ్చి సభలో మాట్లాడేసి మళ్ళీ వెళ్ళి పోయేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు జగన్ ని నేల మీదకు తెచ్చాయి. జగన్ పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ దారుణ హత్య తరువాత ఆ కుటుంబాన్ని పరా మర్శించారు. జగన్ కారులోనే 120 కిలోమీటర్ల దూరం ప్రయా ణించడం ఒక మార్పు అయితే జగన్ కి జనంలో ఆదరణ బాగానే ఉందన్నది తెలియడం మరో విశేషం. జగన్ నేల విడిచి సాము చేయడం వల్లనే గత ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు. సీఎం అయ్యాక ఆ పదవిలో అలాగే ఉంటాను అనుకున్నారో లేక ఎన్ని సార్లు ఎన్నికలు పెట్టినా జనం తననే గెలిపిస్తారు అనుకున్నారో తెలియదు కానీ జనం వద్దకు ఆయన పోలేదు. దాంతో జనాలకు జగన్ 2019 తరువాత కనిపించడమే లేదు అన్న అసంతృప్తి కూడా ఓటమికి కారణం అయింది ఏది ఏమైనా భారీ ఓటమి జగన్ కి వైసీపీకి కూడా ఏమి కోల్పోయామో తెలియచేసింది. నాలుగు గోడల మధ్య ఉంటే ఫీడ్ బ్యాక్ రాదు. ఒకవేళ సలహాదారులు ఎవరు ఇచ్చినా అది జనం ఫీడ్ బ్యాక్ కానే కాదు. గ్రౌండ్ లెవెల్ రియాల్టీస్ తెలియాలీ అంటే జనంలోనే ఉండాలి. జగన్ మాత్రం ఐప్యాక్ టీములను నమ్మారు. తన చుట్టూ ఒక కోటరీ ఏర్పాటు చేసుకున్నారు. వారి సలహాలతో అంతా ముందుకు సాగారు. బటన్ మీకోసం వందల సార్లు నొక్కాను నా కోసం రెండు సార్లు నొక్కరా అని జగన్ అడిగినపుడే ఆయన అయిదేళ్ల పాలన ఏమిటి అన్నది ఆయనే చెప్పినట్లు అయింది. జనాలకు పథకాలు కావాలి. కానీ వాటితో పాటుగా ముఖ్యమంత్రిగా జగన్ కూడా కనిపించాలి. కానీ ఇక్కడ జరిగింది మాత్రం వేరుగా ఉంది. అందుకే జనాలు ఓడించారు. విపక్షాలు అలుపెరగక తిరుగుతూ జనంలో ఉంటే జగన్ మాత్రం తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్నారు అన్న విమర్శలు వారి బుర్రలోకి ఎక్కాయి. అలా జనాలకు దూరం అయిన జగన్ ఇన్నాళ్ళకు తిరిగి వారి వద్దకే వచ్చారు. ఒక విధంగా చూస్తే తన బలం బలహీనతలు రెండూ జగన్ ఈ పర్యటనలో చూశారు అని అంటున్నారు. జనాలకు దూరం కావడమే తన బలహీనత అని ఆయన గ్రహించడం మొదలు పెడితే చాలు వైసీపీలో మార్పు తప్పకుండా వస్తుందని అంటున్నారు. అలాగే తన పట్ల ఆదరణ కనబరుస్తున్న జనాలకు ఎల్లప్పుడూ చేరువ కావాలని జగన్ చేసే ప్రతీ ప్రయత్నమూ సక్సెస్ అవుతుందని నిన్న పులివెందుల టూర్ నేడు వినుకొండ టూర్ చాటి చెప్పాయని అంటున్నారు. ప్రజలతో మమేకం కావడం వారి పక్షాల పోరాటం చేయడం ద్వారానే జగన్ తాను పోగొట్టుకున్న అధికారాన్ని దక్కించుకోగలరు అని అంటున్నారు. అదే సమయంలో జగన్ వైసీపీ క్యాడర్ కి భరోసా ఇవ్వడానికి వస్తే జనాలు ఆయనకు కావాల్సినంత భరోసా ఇచ్చారు.జనాలు ఓటు వేయలేదని లేదా వేసిన ఓట్లు ఏమయ్యాయి అని మధన పడడం నిన్నటి మాట. ఇపుడు జనాలలో ఉన్న అభిమానాన్ని ఎలా మళ్ళీ తన పార్టీ ఉన్నతికి ఉపయోగించుకోవాలి అన్నది జగన్ ఆలోచించాలని అంటున్నారు. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వానికి హామీల విషయంలో టైం ఇవ్వాలి. అలాగే ప్రజాస్వామ్యాన్ని నమ్మిన వారు రాష్ట్రపతి పాలన వంటి డిమాండ్లు చేయరు. కొత్త ప్రభుత్వం ప్రజలు భారీ తీర్పుతో అధికారం కట్టబెట్టారు. తప్పులు జరిగితే వాటికి చట్ట ప్రకారం శిక్షలు ఉండాలని డిమాండ్ చేయాలి తప్ప ఈ ప్రభుత్వం వద్దు అని తొలినాళ్ళలోనే కోరడం కూడా తప్పుడు సంకేతాలకు దారి తీస్తుంది అని గ్రహించాలి. అంతే కాదు నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం పాత్ర పోషించడం ద్వారానే జనం మన్ననలు పొందాల్సి ఉంటుంది. ప్రభుత్వం చేసే మంచి పనులను మెచ్చుకుంటే వారు చేసే పొరపాట్లను విమర్శిస్తే విలువు పెరుగుతుంది. మొత్తం మీద చూస్తే జనం భరోసా అయితే జగన్ కి దక్కింది అని అంటున్నారు. ఆ మీదట ఆయన అడుగులు ఎలా ముందుకు సాగుతాయో చూడాల్సి ఉంది.

# రాజకీయాలు, లీడర్‌షిప్‌లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్...

మొదటి పేజి తరువాయి

తాను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆయన కూడా ఒక కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాలే ఈనాడు దేశాన్ని ఏలుతున్నాయన్నారు. ఈ దేశంలో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి ఎదురే లేదు అనుకున్న సమయంలో ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాలను తీసుకువచ్చారన్నారు. ఈ రోజు దేశాన్ని ఏలుతున్న వారికి అవకాశం ఇచ్చింది నాడు ఎన్టీఆర్ తెచ్చిన సంకీర్ణ రాజకీయాల వల్లనే అన్నారు. నాడు టీడీపీ, జనతా పార్టీ సంకీర్ణం ఏర్పడిందన్నారు. ఆ రోజు జనతా పార్టీ గెలిచింది రెండే సీట్లు అని, ఒకటి గుజరాత్‌లో అయితే రెండోది ఎన్టీఆర్ మద్దతుతో హన్మకొండ అన్నారు. ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాల ఆలోచనతోనే ఇప్పుడు అధికారంలో ఉన్నారని బీజేపీని ఉద్దేశించి అన్నారు. కమ్మవారితో తనకు ఉన్న సన్నిహిత సంబంధాల గురించి తాను పెద్దగా చెప్పాల్సిన పని లేదన్నారు. యరపతినేని మాటలు వింటే కమ్మవారు తనను ఎంతగా అభిమానిస్తారో తెలిసిపోతుందన్నారు. తాను ఎన్టీఆర్ లైబ్రరీలో చదువుకున్నానని... తాను ఉన్నతస్థానానికి రావడానికి అది ఎంతో ఉపయోగపడిందని గుర్తు చేసుకున్నారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నట్లు చెప్పారు. ఈ మాట అందరి ముందు చెప్పడానికి కూడా తాను సంకోచించడం లేదన్నారు. మనకు అవకాశం ఇచ్చిన వారిని... అవకాశం వచ్చిన నేపథ్యాన్ని తక్కువ చేసి మాట్లాడకూడదని సీఎం అన్నారు.

ఎన్టీఆర్ బ్రాండ్ క్రియేట్ చేశారు

ఎన్టీఆర్ కంటే ముందు 52 మంది కమ్మవారు ఎమ్మెల్యేలుగా ఉండేవారని చెబుతున్నారని, కానీ ఎన్టీఆర్ వచ్చాక ఆయన ఒక బ్రాండ్ అయ్యారని తెలిపారు. ఆయన ఇచ్చిన అవకాశాలతో ఏపీ, తెలంగాణలలో ఎంతోమంది రాజకీయ నాయకులుగా ఎదిగారని, ఇప్పుడు అన్ని పార్టీలలోనూ ఆయన అవకాశం ఇచ్చిన వారు ఉన్నారని తెలిపారు. ఈరోజు ఎన్టీఆర్‌ను విమర్శించేవారు... ప్రశంసించేవారు... అందరికీ ఆయనే అవకాశం ఇచ్చారన్నారు.

చంద్రబాబు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు

ఎన్టీఆర్‌తో పాటు ఎన్జీరంగా, వెంకయ్యనాయుడు, ఈరోజు చంద్రబాబు గురించి తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. కమ్మ అంటే అమ్మలాంటి వాళ్లని ప్రశంసించారు. మట్టిని నమ్ముకొని పని చేసి పదిమందికి సాయం చేసే కులం కమ్మకులం అన్నారు. ఎక్కడైతే సారవంతమైన నేల ఉంటుందో... సమృద్ధిగా నీరు ఉంటుందో అక్కడ కమ్మవారు ఉంటారని చెప్పవచ్చునన్నారు. కమ్మవారు మట్టి నుంచి బంగారం తీయగలిగే శక్తి కలిగి ఉన్నారన్నారు. కమ్మలు వాళ్ల తాతలు... ముత్తాతల వలె పదిమందికి సాయం చేయాలని ఆయన సూచించారు. ఉన్న ఊరును, భూమిని మరిచిపోవద్దని సూచించారు. సహాయం చేయడం మీ డీఎన్ఏ అని, అది మీ సహజ లక్షణమని, దానిని మరిచిపోవద్దని సూచించారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఏపీతో అంతటా కమ్మవారు విస్తరించారన్నారు.

హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

అమరావతి నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కమ్మవారి కృషిని ఎవరూ కాదనలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరి పైనా వివక్ష ఉండదని హామీ ఇచ్చారు. హైదరాబాద్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే ప్రక్రియలో మీరూ భాగస్వాములు కావాలన్నారు.


## ఇండియాలో కోవిడ్ వల్ల 2020లో 11.9 లక్షల అధిక మరణాలు

మొదటి పేజి తరువాయి

సుమారు 11.9 లక్షల మర ణాలు అధికంగా రికార్డు అయి నట్లు కొత్తగా చేపట్టిన సర్వే ద్వారా వెల్లడైంది. అధికారిక లెక్కల కన్నా ఆ మరణాల సంఖ్య 8 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు స్టడీలో తేల్చారు. కోవిడ్ మహమ్మారి వచ్చిన తొలి సంవత్సరం అదివాసీలు, దళితులు, ముస్లిం జనాభాల్లో ఎక్కువ శాతం మరణాల సంభవించినట్లు రిపోర్టులో తెలిపారు. పురుషుల కన్నా మహిళలు ఎక్కువ సంఖ్యలో మరణించినట్లు తేల్చారు. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ సోసియాలజిస్ట్, న్యూయార్క్ సిటీ యూనివర్సిటీకి చెందిన ఎకానమిస్ట్ నేతృత్వంలోని బృందం ఆ స్టడీ చేసింది. ఏజ్, జెండర్, సామాజిక వ్యత్యాసం ఉన్న వారిపై కోవిడ్ వల్ల ఎటువంటి ప్రభావం పడిందన్న కోణంలో స్టడీ చేశారు. మహిళలు, అణగారిన వర్గాల వారి .. ఆయుర్ధాయం ఎక్కువగా తగ్గినట్లు అంచనా వేశారు. వివిధ సామాజిక వర్గాల్లో జీవితకాలం తగ్గిన వారిలో ముస్లింలు ఎక్కువగా ప్రభావానికి లోనైట్లు తెలుస్తోంది. ముస్లిం ఆయుర్ధాయం 5.4 ఏళ్లు తగ్గినట్లు అంచనా వేశారు. ఆ తర్వాత జాబితాలో ఎస్టీలు 4.1 ఏళ్లు, ఎస్సీలు 2.7 ఏళ్లు తగ్గినట్లు నిర్ధారించారు. ఇక హిందువుల్లోని ఉన్నత కులాలు, ఓబీసీల వారి జీవితకాలం కేవలం 1.3 ఏళ్లు తగ్గినట్లు అంచనా వేశారు. 2019-21 మధ్య చేపట్టిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 డేటా ఆధారంగా స్టడీ చేశారు. ఇండియాలో మహిళల ఆయుర్ధాయం 3.1 ఏళ్లు, మగవారి ఆయువు 2.1 ఏళ్లు తగ్గినట్లు భావించారు. అయితే సగటున దేశంలో జీవితకాలం 2.6 ఏళ్లు తగ్గినట్లు అంచనా వేస్తున్నారు. మహమ్మారి వల్ల ఇండియాలో మహిళలపై ఎక్కువ ప్రభావం పడినట్లు స్పష్టమవుతోంది. ఇండియాలో జరిగిన మార్పులు మరే దేశంలో నమోదు కానట్లు అంచనా వేశారు. 2020లో దేశంలోని మహిళల్లో మరణాలు 17 శాతం అధికంగా నమోదు అయినట్లు స్టడీలో తెలిపారు. ఇండియాలో అత్యధికంగా ఆయుర్ధాయం తగ్గినట్లు సిటీ యూనివర్సిటీ ఎకానమిస్ట్ సంగీతా వ్యాస్ తెలిపారు.ఇండియా తరహాలోనే నల్లజాతీయులు, హిస్‌పానిక్స్, నేటివ్ అమెరికన్లలో కూడా జీవిత కాలం తగ్గినట్లు స్టడీలో తేల్చారు. సైన్స్ అడ్వాన్సెస్ అన్న జర్నల్‌లో కొత్త స్టడీకి చెందిన నివేదిక ప్రచురించారు. అమెరికా పరిశోధకులు చేపట్టిన కొత్త స్టడీపై నీతి ఆయోగ్ సభ్యులు వినోద్ పాల్ రియాక్ట్ య్యారు. స్టడీ నిర్వహణలో తీవ్రస్థాయిలో తప్పులు ఉన్నట్లు పేర్కొన్నారు. మెథడాలజీ సరిగా లేదని, దాని వల్లే తప్పుడు అంచనాలు చేసినట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(సీఆర్ఎస్) ప్రకారం 99 శాతం మరణాలు రిజిస్టర్ అయినట్లు ఆయన తెలిపారు. 2019లో నమోదు అయిన మరణాల కన్నా.. 2020లో సుమారు 4.74 లక్షల మరణాలు అధికంగా నమోదు అయినట్లు ఆయన చెప్పారు. కానీ 11.9 లక్షల మంది అధికంగా మరణించి ఉంటారని ఆ స్టడీ చేసిన అంచనా ఆమోదయోగ్యంగా లేదని పాల్ వెల్లడించారు

## అసెంబ్లీ ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీలో ధర్నా అంటున్నారు

మొదటి పేజి తరువాయి



జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పందించారు. రషీద్ హత్య, ఇతర ఘటనలతో ఏపీలో శాంతి భద్రతలు దారుణంగా క్షీణించాయని, ఈ సంగతి దేశమంతా తెలియజేసేందుకే తాము ఈ నెల 24న ఢిల్లీలో ధర్నా చేపడుతున్నామని జగన్ ప్రకటించడాన్ని నాగబాబు తప్పుబట్టారు. ఈ నెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనుండగా, ఆ సమావేశాలు ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీలో ధర్నా అంటున్నారని విమర్శించారు. "ఇంకా ఎంతకాలం నటిస్తారు మీరు... ఓపెన్ గా ఉండండి. 2019లో మీకు ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. కానీ మీరు దాన్ని దుర్వినియోగం చేసుకుని, ప్రజల నెత్తి మీద కాలు పెట్టి తొక్కారు. ప్రజలను హింసించి వదిలిపెట్టారు మీరు. మీ పరిపాలనలో సామాన్యులు భయపడిపోయే పరిస్థితి వచ్చింది. ఒక దళిత డ్రైవర్ ను చంపేసిన మీ ఎమ్మెల్సీని అతడి తప్పును ఖండించకపోగా, మీతో పాటు సగర్వంగా తిప్పుకున్నారే... అది తప్పనిపించలేదా మీకు? డాక్టర్ సుధాకర్ ను ఉద్యోగం నుంచి ఊడబెరికి, పిచ్చోడ్ని చేసి రోడ్డుపై చొక్కా కూడా లేకుండా పోలీసులతో తన్నించారు కదా... చివరికి అతడు చనిపోయేలా చేశారు... అప్పుడు ఎలాంటి కామెంట్లు చేయాలని మీకు అనిపించలేదా? తన అక్కను కొందరు వైసీపీ నేతలు వేధిస్తుంటే అడ్డుకున్న అమర్నాథ్ అనే మైనర్ బాలుడ్ని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేశారు కదా... అప్పుడు కూడా మీరు స్పందించలేదు... ఎందుకని? ఇలాంటివి ఎన్ని చూశామో మీ పాలనలో! ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల ఆస్తులు కాజేయడానికి మీరు ఎంత కుట్ర పన్నారు? దాన్ని మేం సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు తెలియజేయడం వల్లే కదా... ఇవాళ ప్రజలు సేవ్ అయ్యారు! నిజంగా ప్రజలు రెండోసారి మిమ్మల్ని రాకుండా చేసి తమను తాము కాపాడుకున్నారు. ఇప్పుడు ఢిల్లీ వెళ్లి ధర్నా చేసి, రాష్ట్రపతి పాలన పెట్టాలని అడుగుతారా? ఏమన్నా కొంచెమైె ఆలోచన ఉందా మీకు? మీకు ఇలాంటి సలహాలు ఇచ్చేవాళ్లెవరో తెలియడంలేదు మాకు. సజ్జల లాంటి వాళ్లు వెళ్లిపోయారో, లేక ఇంకా ఉన్నారో! నిజంగా రాష్ట్రపతి పాలనే పెట్టాల్సి వస్తే... మీ పరిపాలనలో ప్రజావేదిక కూల్చినప్పుడే రాష్ట్రపతి పాలన పెట్టాలి. మీ దుర్మార్గమైన పాలనలోనే రాష్ట్రపతి పాలన పెట్టలేదు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ఉండడానికే, ఢిల్లీ వెళ్లాలంటూ ఈ కొత్త నాటకం సృష్టిస్తున్నారు" అంటూ నాగబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

## కాంగ్రెస్ సంబరాలు.. కమలం వ్యూహాలు.. ఆ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్...

హైదబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరుకు భారతీయ జనతా పార్టీ సన్నద్ధమవుతోంది. వందరోజుల హామీలు 8 నెలలైన అమలు చేయకపోగా.. డిక్లరేషన్ల పేరుతో ఆయా వర్గాలను వంచించారంటూ టీబీజేపీ నిరసన సభలకు సన్నాహకాలు చేస్తోంది. ఓ వైపు అధికార కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో మెజారిటీ అమలు చేస్తున్నామని.. ఒక్కో హామీ నెరవేరుతోందంటూ సంబరాలు చేసేందుకు రెడీ అవుతోంది. దానికి పోటాపోటీగా విపక్ష బీజేపీ అటకెక్కిన హామీలంటూ ఆందోళనలకు శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో రానున్న లోకల్ బాడీ ఎన్నికలే లక్ష్యంగా అన్ని పార్టీలు పావులు కదుపుతున్నాయి. అందుకు అధికార హస్తం పార్టీ సైతం హామీలు అమలు చేస్తున్నామంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు ఉత్సావాల పేరిట కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. అయితే ప్రతిపక్ష పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసిన కమలం పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లాలని గట్టిగా నిర్ణయించుకుంది. ఇప్పటికే నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం రోడ్లెక్కి ధర్నాలు, పార్టీ కార్యలయాల ముట్టడిలు చేపట్టగా.. మహిళలకు రక్షణ లేదంటూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇటీవల ధర్నాచౌక్?లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాడానికి ఆయా జిల్లా కేంద్రాల్లో డిక్లరేషన్ల పేరుతో భారీ సభలు పెట్టి హామీలు ఇచ్చి అరకొరగా అమలుతో ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్ ఎక్కడైతే డిక్లరేషన్లు పెట్టిందో అక్కడే అదే వర్గాల ప్రజలతో నిరసన సభలకు కాషాయ దండు స్కెచ్ వేసింది. కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను తాము అక్కడే డిక్లేర్ చేస్తామంటూ కమలం నేతలు చెబుతున్నారు. నిరుద్యోగులకు రాహుల్ గాంధీ, రేవంత్ ఎక్కడైతే సీటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చారో అక్కడి నుంచే పోరాటానికి బీజేపీ రెడీ అయింది. ఈ నెల 20న చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, ఇందిరాపార్క్ దగ్గర మహా ధర్నా చేయనున్నారు. వరంగల్?లో కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన చోటే రైతులతో అతిపెద్ద నిరసన సభ పెట్టి హస్తం పార్టీ మోసాన్ని డిక్లేర్ చేస్తామని బీజేపీ నేతలు చెప్పారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, సరూర్ నగర్?లో యూత్ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్?లో మైనార్టీ డిక్లరేషన్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లోనే హామీలు అమలు వైఫల్యాలను ఎండగట్టాలని.. భారీ నిరసన సభలతో రేవంత్ సర్కారు మోసాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ అంటోంది కమలం పార్టీ. మొత్తంగా రాష్ట్రంలో అధికార విపక్షాల మధ్య మరో ఆసక్తికర పోరు నెలకొంది.

## యాపట్ల గ్రామంలో ఆటోమొబైల్ షాప్ ప్రారంభోత్సవం!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): పెద్దకొత్తపల్లి మండల యాపట్ల గ్రామానికి చెందిన తాజా మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి జహంగీర్ నూతన బిస్మిల్లా ఆటోమొబైల్, బైక్ మెకానిక్ షాప్ ను పెద్దకొత్తపల్లి పరిధిలోని యాపట్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య శనివారం ప్రారంభోత్సవం చేశారు, పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వాహనదారులకు సరసమైన ధరలకు ఆటో మొబైరంగంలో నూతన పరికరాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని ఆటోమొబైల్ యజమాని ఎండి జహంగీర్ తెలిపారు, . ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అజయ్, నిరంజన్, సాదిక్, మునీర్, బషీర్, ఆసిఫ్, ఫర్హాన్, రజాక్, మజీద్, జెట్టి నరేష్ , బక్కయ్య గౌడ్ బిచ్చన్న పావనం శివ తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రతీ వ్యక్తి పుట్టిన రోజున మొక్కలు నాటాలి

### బిస్మిల్లా మజీద్ మదర్సా అధ్యక్షుడు అబ్దుల్ జావిద్..



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): ప్రతీ వ్యక్తి తనపుట్టిన రోజు న ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాట డం అలవాటుగా పెట్టుకోవాలని అబ్దుల్ జావీద్ అన్నారు. శనివారం రోజున పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. మాట్లాడు తూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజు న కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనగా. షేక్ వకీల్. లీడర్ అలీమ్. అబ్దుల్ ఖయ్యూం. జమీల్.. షకీల్.. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు...

## రోడ్డుపై పడిన భారీ వృక్షం

### కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్,

### తక్షణమే తొలగించి రాకపోకలను సాగించిన ఎస్సై తాజుద్దీన్.







ఏటూరునాగారం(చిన్నబోయినపల్లి)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తాడ్వాయి, చిన్నబోయినపల్లి జాతీయ రహదారి 163 మీద ఉదయం 7:30 నిమిషాల సమయంలో భారీ వృక్షం పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి ప్రయాణికులు అవస్తులు పడుతున్న విషయం ఏటూరునాగారం ఎస్సై దృష్టికి వెళ్లగా తక్షణమే స్పందించి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని జేసిబి, స్థానికుల సహాయంతో భారీ వృక్షాన్ని తొలగించి ప్రయాణాన్ని సాగించారు. తక్షణమే స్పందించి వర్షం లో సైతం ప్రజా శ్రేయస్సు కోసం ముందడుగు వేస్తున్న ఎస్సై, సిబ్బందికి ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: జిల్లా కేంద్రం లో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రం లో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్ తో షిఫ్ట్ ల వారిగా పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు లోపించకుండ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు నిర్ణీత కాలంలో డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్ ఉన్నారు.



## మొక్కలు నాటి మెయిన్ డ్రైనేజీ లను పరిశీలించిన

### జెడ్పి డిప్యూటీ సీఈవో సూపర్వైజర్.....ఆఫీసర్ లోకల్ బాడీస్ రఘువరన్





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లో శనివారం రోజు నా జెడ్పి డిప్యూటీ సీఈవో సూపర్వైజర్ ఆఫీసర్ లోకల్ బాడీస్ రఘువరన్ మెట్పల్లి మున్సిపల్ లో పర్యటించి మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ తీసుకున్నారు వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ ముందర మొక్కలు నాటడం జరిగింది మరియు ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించారు ఏడవ వార్డు ఎనిమిదవ వార్డు మెయిన్ డ్రైనేజీ లను పరిశీలించడం జరిగింది జెడ్పి డిప్యూటీ సీఈవోసూపర్వైజర్ ఆఫీసర్ లోకల్ బాడీస్ మాట్లాడుతూ మెయిన్ డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని వర్షాలు ఉన్నందున లోతట్టు ప్రాంతాలని గుర్తించి నీరు నిల్వ లేకుండా చూడాలని తెలిపినారు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలని మరియు ప్రధాన రహదారుల దగ్గర మొక్కలు నాటించాలని తెలిపినారు ప్రజా పాలన దరఖాస్తులు ఏమైనా తప్పులుంటే సరిచేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డి ఈ నాగేశ్వరరావు ఏ ఈ అరుణ్ కుమార్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మున్సిపల్ స్టాప్ పాల్గొన్నారు

# భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్త !!

### పొంచి ఉన్న ప్రమాదాలు !!

### వనపర్తి పట్టణ ఎస్ఐ జయన్న విజ్ఞప్తి

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నాలుగు రోజుల నుంచి ఎడతెరిపులేని భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా వనపర్తి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని వనపర్తి పట్టణ ఎస్సై జయన్న ప్రజలకు పిలుపునిచ్చారు, వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి వనపర్తి పట్టణ ప్రజలకు పోలీసుల సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని ఈ మధ్యకాలంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టి మిద్దెలు గుడిసెలు తదితర నివాస ప్రాంతాలు ప్రమాదపరితంగా ఉన్నాయని తెలిసి తెలువక అమాయక ప్రజలు భారీ వర్షాల వల్ల కుప్పకూలిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోని నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఘోర వర్షాభావ పరిమితుల వల్ల చంటి పిల్లలతో సహా అభము శుభం తెలియని చిన్నారులు ప్రాణాలు బలి కొన్నారని అలాంటి విషయాలను ఒక్కసారి ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు, భారీ వర్షాల వల్ల ప్రజలు చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద, కరెంటు వైర్ల కింద, మట్టి మిద్దెలు, పూరి గుడిసెలు ఇండ్లలో తల దాచుకోకుండా ముందుగానే పసిఘట్టాలని ఆయన కోరారు, ఏ క్షణంలో ఈ వర్షాల వల్ల కరెంటు వైర్లు చేయిపడే ప్రమాదం ఉంటుందని విపరీతమైన గాలి వర్షానికి కరెంటు షాక్ తో పాటు ఇల్లు కూడా కూలిపోతున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలతో సహా పట్టణ ప్రజలు కూడా ఈ విషయం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రత్యేకంగా రాజకీయ పార్టీల నాయకులు మేధావులు విద్యావంతులు ప్రజలను చైతన్యం చేసి అవగాహన కల్పించాలని ఆయన కోరారు వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో స్లమ్ ఏరియా మురికివాడలో ప్రజలను అప్రమత్త చేయడానికి సంబంధిత కౌన్సిలర్లు రాజకీయ నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు రాష్ట్రంలో, ఇప్పటికే ప్రమాదం పొంచి ఉన్న సంగతి వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు,దయచేసి ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురైన కూడా పోలీసులకు సమాచారం అందించాలని విద్యుత్ శాఖ అధికారులు కూడా ఎక్కడ కూడా విద్యుత్తు వైర్ల పట్ల స్తంభాల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు, పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజల కోసం ప్రజాసేవ కోసం పనిచేస్తున్నారని ఇందుకోసం ప్రజలు కూడా సహకరించాలని డీఎస్పీ కోరారు

# సైబర్ నేరాలు -భారీ వర్షాల పట్ల ప్రజల తస్మాత్ జాగ్రత్త!!

### పొంచి ఉన్న ప్రమాదాలు మోసాలు!!

### నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా గతం నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు, నల్లమల్ల అటవీ ప్రాంతం కావడంతో వర్షాధారణ పరిస్థితులు అధికంగా ఉంటాయని ఈ ప్రాంతంలో ఎక్కువ వర్షాలు కురుస్తున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ అచ్చంపేట కల్వకుర్తి నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రజలు ఈ వర్షాలకు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు, తుప్పు పట్టిన వైర్లు కరెంటు స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న పూరి గుడిసెలు, మట్టి మిద్దెల లో నివసించకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయా గ్రామాలలోని సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు విద్యావేత్తలు ప్రజలను చైతన్యం చేయాలని ఆయన కోరారు, ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లాలో భారీ వర్షాల వల్ల ప్రాణాలు బలి కొన్న సంఘటనలు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ వర్షాల వల్ల చెట్ల కింద, కరెంటు స్తంభాల వైర్ల కింద తల దాచుకోకుండా ప్రజలు ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు పసిగట్టాలని పొంచి ఉన్న ప్రమాదాల నుంచి బయటపడాలని ఆయన కోరారు, ముఖ్యంగా మట్టి మిద్దెలు పూరి గుడిసెలలో నివాసం ఉండకుండా తగు జాగ్రత్త పాటించాలని ఆయన పిలుపునిచ్చారు, అంతేకాక గత కొన్ని రోజుల నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకం వర్తింప చేస్తూ రైతులు అకౌంట్లో నిధులు జమ చేస్తున్న తరుణంలో సైబర్ మోసగాలు కేటుగాలు కాజేయడానికి కన్నేస్తున్నారని సైబర్ మోసగాళ్ల పట్ల అమాయక రైతులు ప్రజలు బలికాకుండా ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని, ఓటిపి నెంబర్లు, ఫేక్ యాప్ లు నమ్మవద్దని డీఎస్పీ పిలుపునిచ్చారు, రుణమాఫీ డబ్బులను కాల్ చేయడానికి ఎవరు ఫోన్ చేసినా కూడా జాగ్రత్తతో మెలగాలని అనుమానం ఉంటే 1930 కాల్ సెంటర్కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు, ఏమీ తెలియని నిరక్షరాశులయిన రైతులు పొరపాటున కూడా తప్పు చేయకుండా ఆయా గ్రామాలలోని ప్రజాప్రతినిధులు రైతులను చైతన్యం చేయాలని డిఎస్పి కోరారు, ఒకపక్క భారీ వర్షాలు మరోపక్క సైబర్ నెరగల మోసాలకు బలికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వర్షాల వల్ల అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలని డీఎస్పీ కోరారు,

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

### డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి.

### గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం

### జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే మిషన్ పరివర్తన




కార్యక్రమం లో బాగంగా శనివారం రోజు మెట్ పల్లి లోని నరేంద్ర డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని సూచించారు. యువత పైనే దేశ బావిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు తెలీపరు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.



డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్ర పై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి ఉమ మహేశ్వర రావు, సి. ఐ లు నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ లు చిరంజీవి,అనిల్, కిరణ్ కుమార్, నవీన్, శ్యామ్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలే పరమావధి!!

### అభివృద్ధి పథంలో 31 వ వార్డు!!



నాగర్ కర్నూల్ వనపర్తి (గౌతమ్ న్యూస్): వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు బసవన్నగడ్డ ప్రాంతంలో నిత్యం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వార్డు కౌన్సిలర్ స్వర్గీయ బండారు రాధాకృష్ణ సతీమణి అదే వార్డు కు చెందిన మాజీ విజయలక్ష్మి నిరంతరం ప్రజల కోసం పరితపిస్తూ ప్రజా సమస్యలే పరమావధిగా ముందుకు సాగుతున్నారు, గత కొన్ని సంవత్సరాల నుంచి ఆ ప్రాంతంలో తన భర్త చేసిన సేవలను ప్రజలు మరిచిపోకుండా ప్రతిసారి జరిగే ఎన్నికల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించడానికి ప్రధానంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు చేదోడువాదోడుగా నిరంతరం అందుబాటులో ఉండడం వల్లనే తమను ప్రజలు ఎన్నికల్లో గెలిపిస్తున్నారని ఆమె అన్నారు, ఇటీవల తన భర్త అనారోగ్యంతో మరణించినప్పటికీ ఆయన ఆశయాలను ఆదేశాలను అనుసరిస్తూ ఉదయం 6 గంటలకే వార్డుల్లో పర్యటించి మురుగు కాలువల తో పాటు చెత్తాచెదారం, త్రాగునీటి సరఫరా లో పైపులైన్ మరమ్మతులు, నల్ల కనెక్షన్లు విద్యుత్ దీపాలు, రోడ్లు, ఒంటి ప్రధాన సమస్యలను మున్సిపల్ సిబ్బందితో దగ్గర ఉండి చేయించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు, తన భర్త మరణించినప్పటికీ ఒక మహిళగా గతంలో మాజీ కౌన్సిలర్ గా పని చేసిన అనుభవంతో ఆమె పురుషులతో సమానంగా అభివృద్ధిలో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నారు, మొత్తం మీద 31 వ వార్డు బసవన్న గడ్డ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ప్రజలు ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటున్నామని ఈ వర్షాకాలంలో అంటువ్యాధులు దోమలు క్రిమి కీటకాలు, ప్రజలు రోగాల బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ వార్డుల్లో చల్లుతూ ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందని భారీ వర్షాల వల్ల అంటూ వ్యాధులు మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకుంటున్నామని బండారు విజయలక్ష్మి పేర్కొన్నారు, ఇందుకోసం ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరు కూడా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీరు నిలవ లేకుండా చూసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు,



## మన ఊరి బడిని బాగు చేసుకుందాం!!

### తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రుల తో ఉపాధ్యాయుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్ అధ్యక్షత వహించి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది మన ఊరి బడిని మనమే బాగు చేసుకోవాలని అందుకే ఊరి పెద్దలు సహకరించాలనీ కోరారు. ఈ సమావేశంలో పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచడం పిల్లల ప్రగతి హాజరు మధ్యాహ్న భోజనం మొదలైన అంశాలపై చర్చించడం జరిగింది గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అందరం సహకరిస్తాము అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ విక్రమ్ గౌడ్, ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, రైతు సంఘం నాయకుడు స్వరాజ్యం బాబు రెడ్డి పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ మన్నెం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,మైనోద్దీన్ ,బాలమ్మ, శ్రీధర్,విద్యా వాలంటీర్లు కవిత, శివాని పాల్గొనారు.తల్లిదండ్రుల మధ్య పిల్లల యొక్క ప్రగతి గురించి చర్చ జరిగింది . సమావేశం సృహద్భవ వాతావరణం లో వందన సమర్పణతో ముగిసింది మధ్యాహ్న భోజనం తల్లిదండ్రులు పరిసిలించటం జరిగింది.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రారంభించి రాష్ట్రంలో రైతు కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద కొడుకు అయ్యారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అభివర్ణించారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం మెట్పల్లిలోని ఆయన నివాస ప్రాంగణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ ఆజాద్, పార్టీ నాయకులు.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేసే హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయ్ ఆజాద్ మాట్లాడుతూ, ఎన్నిఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని రైతులపై తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, రైతు నాయకులు కటకం గంగారెడ్డి, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, అల్లూరు లింగారెడ్డి, న్యాయవాదులు సురభి అశోక్, ఎలుమూల రాంబాబు, బోయిని హనుమాన్లు, జవిడి రాజారెడ్డి, దోనోజు వెంకటేష్, అంబటి హనుమల్లారెడ్డి, కృష్ణమూర్తి, పొన్న మురళి, తాండ్ర నర్సయ్య, పొట్ట గోపి, బర్ల వంశీ, పొన్నాల ఎల్లేష్, సాయన్న ,కాజా అజీమ్, ఖలీద్, కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం" గ్రీవెన్స్ డే"

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు వీలుగా "గ్రీవెన్స్ డే" ను ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.కావున ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి నేరుగా తెలుపుకోవడానికి ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అందుబాటులో ఉండనున్నారు.

## కె.కేశవరావు కి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన సుప్రీం కోర్ట్ న్యాయవాది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు




మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): శనివారం రోజు నా హైదరాబాద్ సచివాలయంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు గా బాధ్యతలు స్వీకరించిన కె.కేశవరావు కి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన సుప్రీం కోర్ట్ న్యాయవాది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ,..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ బాను చందర్...

## జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అభినందనలుతెలిపిన శంషాబాద్ తొండుపల్లి కాంగ్రెస్ నేతలు




శంషాబాద్(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేటర్ సొసైటీస్ కార్పోరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజను శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి కి చెందిన పదవ వార్డు కాంగ్రెస్ నేతలు బత్క్ నరసింహ యాదవ్. తుప్పర అశోక్ అభినందించారు. ఈ మేరకు బుధవారం నాడు హైదరాబాద్ మా షాప్ ట్యాంక్ లోని దామోదర్ సంజీవయ్య భవనం లో నిర్వహించిన ముదిరాజ్ పదవి బాధ్యతల స్వీకరోత్సవ వేడుకల్లో బత్క్ నరసింహ యాదవ్ శంషాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షులు, పదో వార్డ్ అధ్యక్షులు తుప్పర అశోక్, మక్తగూడెం పరమేష్, కొత్తూరు నరసింహ, దయాకర్ గౌడ్, రాకేష్ గౌడ్ తదితరులు ఉన్నారు ఈ మేరకు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జ్ఞానేశ్వర్ ముదిరాజును శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు



## ఎన్నికల్లో ఘన విజయం

### వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్న టీడీపీ శ్రేణులు



నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ నియోజకవర్గంలో భారీ మెజారిటీ గెలిచి కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో టీడీపీ నేతలు శ్రీ కొల్లూరు వెంకటేశ్వరరావు, శైలజ నెహ్రూ నగర్ లో వేంచేసియున్న శ్రీదేవి - భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. నందిగామ ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేశినేని శివనాథ్ (చిన్ని) భారీ మెజారిటీతో గెలిచి కూటమి ప్రభుత్వం ఏర్పడటం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజా పాలన అందించటం సంతోషకరమని వారు ఆశాభావం వ్యక్తం చేసారు. స్థానిక నేతలతో కలసి నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీదేవి - భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# తెలంగాణలో వ్యవసాయం పండుగ!!

## జలాశయాలు చెరువులు నిండు కుండలు!!
## రుణమాఫీతో రైతుల ఆనందం!!
## మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో)(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం రైతులకు పండుగగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు, రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు నిండు కుండలు లాగా జలాశయాలు, చెరువులు ,కుంటలు పొంగిపొర్లుతున్నాయని జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులు మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం, కోయిల సాగర్, నెట్టెంపాడు, భీమా, ప్రాజెక్టులలో నేటి జలకల సంతరించుకొని ఎక్కడ చూసినా పసిడి పంటలతో పచ్చని పైర్లతో తెలంగాణ రాష్ట్రం రైతంగం ఆనందోత్సవాలతో వ్యవసాయాన్ని చేసుకుంటున్నారని ఆయన సందర్భంగా అన్నారు, కృష్ణమ్మ పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల జూరాల ప్రాజెక్టు కు వరద వచ్చి చేరడంతో దిగువకు నీటిని విడుదల చేయడం వల్ల వనపర్తి ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ అచ్చంపేట, కల్వకుర్తి, గద్వాల తదితర నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని అంతేకాక రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేయకుండా రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయం దండుగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ రాష్ట్రంలో వెంటనే 2 లక్షల రుణమాఫీ తో పాటు రైతు భరోసా పథకం కింద కూడా ఎకరాకు 7500 రైతులకు చెల్లించే కార్యక్రమం తమ ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు ధైర్యంగా సంతోషంగా వ్యవసాయ రంగంలో బిజీబిజీగా గడుపుతున్నారని రైతుల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా పనిచేస్తుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు, 2 లక్షల రూపాయల రుణమాఫీ పైన ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ఆరోపలను ఆయన తీవ్రంగా ఖండించారు, ఓర్వలేక ఏదో ఒకటి అధికార పార్టీపై నింద మోపడానికి ప్రయత్నిస్తే రాష్ట్ర ప్రజలు రైతాంగం చూస్తూ ఊరుకోరు అనే సంగతి గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు, అభివృద్ధి చేసి చూపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు ఈ రాష్ట్ర రైతాంగం శాశ్వతంగా కట్టుబడి ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు, రైతన్నకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వనపర్తి నుంచి రైతులకు కావలసినటువంటి అన్ని సూచనలు సలహాలు ఎరువులు క్రిమిసంహారక మందులు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ రైతుల శ్రేయస్ కోసం పని చేస్తామని నూతన పాలకవర్గం ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వనపర్తి నియోజకవర్గ రైతాంగానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు,

# నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

## వర్షాలు, వరదలపై జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని



కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వర్షాలు, వరదలపై శనివారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంబాలు, వైర్లు నేల కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలని సూచించారు. వర్షాలకారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాలపాలుకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండులతో సమావేశాలు నిర్వహిచి పరిశుభ్రతపై అవగాహనా కల్పించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి జరుగుతున్న పనులను వెంగవంతగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో ఆత్యవసరంగా కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు అందించాలని, నిధుల మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, సమస్యలను అధిగమించగలుగుతాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ రెహమాన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ ఎస్ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యుత్శాఖ డిఈ నందయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజ స్వామి, ఎంపిడివోలు, తహసీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సింగరేణి సహకారంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" పథకాన్ని ప్రారంభించిన

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : సివిల్స్ లో తెలంగాణ జెండా ఎగరేయాలి జాతీయ స్థాయి పరీక్షల్లోనూ మన సత్తా చాటాలి "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" తో సివిల్స్ ఆశావహులకు చేయూత సింగరేణి సహకారంతో వినూత్న పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సివిల్స్ మెయిన్స్ రాసే అర్హులందరికీ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకం ఈ ఏడాది నుండే అమలు 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులు హాజరు సివిల్స్ ఆశావహులకు ప్రోత్సాహక పథకం ప్రారంభించడంపై పలువురి హర్షం సింగరేణి భవన్, జులై 20, 2024 సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన తెలంగాణ అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం ఉదయం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణకు చెందిన 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ పోరాటం జరిగిందని.. ఎందరో యువత త్యాగాల పునాదులపై సొంత రాష్ట్రం కల సాకారమైందన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే తెలంగాణ యువతలో ప్రతిభకు కొరవ లేదని.. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తెలంగాణ సత్తాను చాటాలన్నారు. ముఖ్యంగా సివిల్స్ లోనూ ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సహకారంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష లో విజయం సాధించిన వారు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణ నుంచి సివిల్స్ లో ఎక్కువ మందికి ప్రాతినిధ్యం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2023లో సివిల్స్లో విజేతలుగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన వారు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం అభ్యర్థులకు వ్యయప్రయాసలతో కూడిన అంశమన్నారు. అలాంటి వారికి ఆర్థిక తోడ్పాటును అందించడం ద్వారా వారి ఇబ్బందులను కొంత దూరం చేయాలన్న మంచి లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సింగరేణి తరపున దీన్ని చేపట్టడం అభినందించదగిన విషయమన్నారు. అదే సమయంలో ఈ ఏడాది సివిల్స్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 40 మంది అభ్యర్థులు, ప్రస్తుతం సివిల్స్కు సన్నద్ధం అవుతున్న వారు కూడా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. తెలంగాణలో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందనడానికి ఈ రోజు ప్రారంభించిన కార్యక్రమమే గొప్ప నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. తాను సివిల్స్ లో చేరిన తొలినాళ్లలో ముఖ్యమంత్రిని కలవడానికి రెండేళ్ల సమయం పట్టిందని గుర్తుచేసుకున్నారు. నేడు సివిల్స్ లో విజేతలుగా నిలిచిన తెలంగాణ బిడ్డలను అభినందించేందుకు.. అలాగే సివిల్స్ రాస్తున్న యువతకు ఆర్థిక చేయూత ఇచ్చి ఆశీర్వదించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులంతా రావడం గొప్ప విషయమన్నారు. సివిల్స్ విజేతలు తమ నడవడిక తో పేదలకు ఎప్పుడూ సేవకులుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతోపన్యాసం చేస్తూ.. తాను సివిల్స్కు ప్రిపేర్ అయ్యే సమయంలో కోచింగ్ కోసం 2 వేలు లభించక ఇబ్బంది పడ్డానని.. అలాగే రూ.50 విలువ చేసే పుస్తకం కొనుగోలుకు వారం రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలాంటి ఇబ్బందులను దూరం చేసి తెలంగాణ నుంచి వీలైనంత ఎక్కువ మందిని సివిల్స్లో విజయం సాధించేలా ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో సింగరేణి తరఫున భాగస్వామిగా ఉండటం ఆనందకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. 2023 లో ఎంపికైన సివిల్స్ అభ్యర్థులకు అభినందనలు.. జ్ఞాపికల బహూకరణ 2023 లో తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ కు ఎంపికైన 35 అభ్యర్థులను, ఐఎఫ్ఎస్ కు ఎంపికైన ఆరుగురిని ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ యువకులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ నుండి మరింత మంది సివిల్స్ కు ప్రయత్నించాలని అటువంటి వారికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా చిరు చేయూత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా చాలా మంది సివిల్స్ ఆశావహుల్లో కొంత ఆర్థిక భరోసా నిస్తుందని, తమ సివిల్స్ లక్ష్యంపై దృష్టిసారించేందుకు దోహదపడుతుందన్నారు. ఇంత మంచి పథకానికి రూపకల్పన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణు గోపాల్ రావు, ఎంపీలు రామసహాయం రఘురామ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, కె ప్రేమ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, శ్రీమతి మట్టా రాగమయి,కనీస వేతనాల కమిషన్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సీఎంవో సెక్రటరీ మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### పథకం విశేషాలు..

ప్రతీ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు 50 వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నట్లు అంచనా. వీరిలో ప్రాథమిక పరీక్ష లో దాదాపు 250 నుంచి 300 మంది ఉత్తీర్ణత సాధిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యుఎస్ లో అర్హులదరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది. ప్రిలిమినరీ పరీక్షలు పాసైన అభ్యర్థులు ఆర్థిక ప్రోత్సాహకం కోసం సింగరేణి సంస్థ వెబ్ సైట్ లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక

ఆదివారం - 21 - జూలై - 2024

## పంద్రాగస్టు నుంచి అన్న క్యాంటీన్ - రూ.5కే భోజనం

### పేద ప్రజలకు కడుపునిండా భోజనం అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమతం.....ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 తేదీన ప్రారంభిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెల్లడించారు. 2.25 లక్షల మంది అన్నార్థుల ఆకలి తీర్చేలా వీటిని మొదలు పెడుతున్నామన్నారు. మొత్తం 203 క్యాంటీన్లను ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. శనివారం ఉదయం నందిగామ పట్టణంలోని స్థానిక రైతు బజార్ వద్ద గతంలో నిర్మించిన అన్న క్యాంటీని భవనాన్ని పరిశీలించి దాని నిర్వహణకు కేటాయించిన తొమ్మది లక్షల రూపాయల నిధులకుగాను పనుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణ పార్టీ నేతలతో కలసి కొబ్బరికాయకొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గత వైసీపీ హయాంలో ఈ క్యాంటీన్ అన్నింటినీ గోదాములు, సచివాలయాలుగా, బ్లీచింగ్ నిల్వ కేంద్రాలుగా వాడుకున్నారని విమర్శించారు. గతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ రుచికరమైన భోజనం అందించిందని గుర్తు చేశారు. గతంలో మాదిరిగా అదే 5 రూపాయలకు మంచి భోజనం, టిఫిన్లు అందిస్తామని స్పష్టం చేశారు. పేద ప్రజలకు కడుపునిండా భోజనం అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం ,మంచినీరు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించండి

### ఎంపీపీ .ఆకుల హనుమంతరావు ( రంగ) వైస్ .ఎంపీపీ. అన్నం పిచ్చయ్య






యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ .ఆకుల హనుమంతరావు (రంగ) వారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖలకు సంబంధించిన పురోహితులు, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో ఆరోగ్యం ,మంచినీరు, పారిశుద్ధ్యం , పంట పొలాలకు సాగునీరు నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామాలలో ఇప్పటికీ తాగునీటి సదుపాయం, డ్రైనేజీలు సరిగాలేదని దానికి మండల నిధులు కేటాయించాలని సర్పంచ్ లు ,ఎంపీటీసీ. లు సంబంధిత అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ. లు, వివిధ గ్రామాల సర్పంచు లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు కుండల తులారం డ్యామ్



బయ్యారం,(గౌతమ్ న్యూస్): బయ్యారం మండలంలోని గత రెండు రోజులు గా తుఫాన్ కారణంలో ఏజెన్సీ లో ఎగువన వచ్చిన వర్షాలకు తులారం ప్రాజెక్టు ఎగువన వాగులు ఉడుగుల వాగు,దయ్యాల వాగు ఉధృతంగా వరద నీరు ప్రవహించడంతో శనివారం తులారం ప్రాజెక్టు పై నుండి వరధ మత్తడి పారింది.దీనితో పక్క గ్రామాల వారు ఇతర పర్యాటకులు అధిక సంఖ్యలో విచ్చేసి మత్తడి నీటి దిగువన నీటిలో ఎంజాయ్ చేస్తున్నారు.స్థానికులు చేపలు పట్టుకునేందుకు వలలతో మత్సకారులు సందడీ చేశారు.రైతులు పంట కాల్వల ద్వారా నీటిని వదిలి వారి వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు.మొట్లతిమ్మాపురం రామచంద్రాపురం రోడ్డు మధ్యలో ఉడుగుల వాగు ఉధృతంగా ప్రవహిస్థుండటంతో మొట్ల తిమ్మాపురంనకు రాక పోకలు నిలిచి పోయాయి.దీనితో మండల రెవిన్యూ అధికారులు ముందస్థ జాగ్రత్తతో గ్రామస్థులు రాక పోకలు నిలిపి వేశారు.



## 18 లక్షల రూపాయలతో పట్టణంలో అన్ని ప్రధాన డ్రైనేజీ కాలువల పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ పట్టణంలో అన్ని ప్రధాన డ్రైనేజీల సమస్యలు ఉన్న ప్రాంతాలలో కాలువల పూడిక తీతా కార్యక్రమములో భాగంగా ఐదవ వార్డ్ బాబు జగజీవన్ రామ్ బిల్డింగు వద్ద ఎన్డీయే కూటమి నేతలతో కలిసి శనివారం నాడు కాలువ పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్కసారి కూడా కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టలేదు.పట్టణంలో మురుగు పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పట్టణం అంతటా ఎత్తు పల్లాలతో ఎక్కడికక్కడ వర్షపు నీరు, మురుగు నీరు నిలిచిపోయి ప్రజలు, పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు పట్టణం అంతటా ప్రబలకుండా ఉండడానికి ముందస్తుగానే అధికారులను అప్రమత్తం చేసి ఈ పూడిక తీత పనులను ఈ రోజు ప్రారంభించడం జరిగినది.అధికారులు ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ప్రజల ఆర్యోగ్య దృష్ట్యా ఈ పనుల నిమ్మిత్తం మునిసిపల్ సాధారణ నిధుల నుంచి 18 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతున్నది. ప్రజానీకం మాపై పెట్టుకున్న నమ్మకాన్ని సాకారం చేసుకుంటూ పోవడమే మా లక్ష్యం అని ఈ సందర్భంగా ఆమె తెలియజేసారు.




# నేడు గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు పీఠంలో శ్రీ గురు పూజ మహోత్సవం

### శ్రీ బగులాముఖి శక్తిపీఠంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

### శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శ్రీ గురుభ్యోన్నమః ఈ సృష్టిలోని గురువులందరికి నమస్కరిస్తూ నాకు ప్రథమ గురులైన మా తల్లిదండ్రుల పాదాలకు నమస్కరిస్తూ నాకు విద్యాబోధన చేసిన గురువులు అందరికీ పాదపద్మములకు నమస్కరిస్తూ నాకు జీవితములో జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులందరికి పేరుపేరునా పాదాభివందనం చేస్తూ పరమ పవిత్రమైన ఈ గురు పౌర్ణమి రోజు మన ముందు ప్రత్యక్షంగా ఉన్న గురువుగారు శాశ్వత వెంకటేశ్వర శర్మ గారి పాదములకు నమస్కరిస్తూ ఈరోజు ఆషాడ పౌర్ణిమని గురుపౌర్ణిమ గా జరుపుకుంటాము. ఈరోజు వ్యాసభగవానుడు జన్మించిన రోజు. వ్యాస పూర్ణిమ అని కూడా అంటాం. వేద వ్యాస భగవానుని ఆది గురువుగా పిలుస్తారు మహాభారత మహాకావ్యాన్ని రాసిన వేద వ్యాస మహర్షి జన్మించిన ఈరోజు ప్రతి వ్యక్తి సమస్త గురువులను పూజించి వారి శక్తి అనుసారం దక్షిణ సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సంపూర్ణ వ్యక్తిగా రూపొందాలంటే ఏ వ్యక్తికైనా గురుభక్తి కావాలి. నిస్వార్థంగా సర్వస్వం సమర్పించగల గుణం కూడా అలవాడాలి. ఈరోజు ప్రతి ఒక్కరు తమ గురువుని వ్యాసుడిగా భావించి పూజించాలి మనకు వేదాలు బోధించిన ఆది గురువు వ్యాసభగవానుడు. వ్యాసుడు అనేది పదవి




పేరు. ప్రతి ద్వాపర యుగములోనూ ఒక వ్యాసుడు ఉద్భవిస్తాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణడే వ్యాసుడుగా అవతరిస్తాడు. భాగవతంలో 21 అవతారాల గురించి వివరాలు ఉన్నాయి. అందులో 17 అవతారం వ్యాసుడు అని చెప్పబడింది. ఆయనను వేద వ్యాసుడినే కాక పరాశరాత్మజుడు అని బాధ నారాయణుడు, కృష్ణుడు, కృష్ణ ద్వైపాయనుడు అనే పేర్లు కూడా ఉన్నాయి. ఏకరూపంలో ఉన్న వేదాన్ని నాలుగు శాఖలుగా చేసి తన నలుగురు శిష్యులకు బోధించిన



వాడు వ్యాస భవానుడు. పైలునికి రుగ్వేదం, వైశంపాయనుకి యజుర్వేదం, జైమినీ కి సామవేదం, సుమంతునికి అధర్వణ వేదం బోధించి వాటిని వారిచే ప్రచారం చేయించాడు. అలా తరతరాలు నిలిచేలా చేశాడు కాబట్టి ఆయనను వేద వ్యాసుడిని పిలుస్తారు. వ్యాసభవానుడు మనకు ఇచ్చిన మహా సందేశం ఒకటే ఇతరుల తీరు ఏదైతే మనని బాధపెడుతుందో ఆ విధంగా మనం యితరులతో ప్రవర్తించవద్దు అని పరమధర్మాలన్నిటిలోనికి పరమ ఉత్తమమైన ఈ ఒక్క విషయాన్ని పాటిస్తే సమాజంలో శాంతి సదా నెలకొంటుంది.

# గోదావరి నీటి ఉధృతి పెరిగింది

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### అన్ని శాఖల అధికారులకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశాం.



ఏటూరునాగారం (ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యశాఖ అధికారులు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గృహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, సరస్సులలోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల కోసం వెళ్ళవద్దని, పొంగి పొర్లుతున్న వాగులు వంకలు, జలపాతాల వద్దకు వారి ఆనందం కోసం సెల్ఫీలు తీయడానికి వెళ్లవద్దని అన్నారు. పై రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిందని, జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు సంబంధించిన ప్రజలు వాగులు వంకలు దాటడానికి ప్రయత్నించవద్దనితెలిపారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైన జిల్లా యంత్రంగం అప్రమత్తంగా ఉందని, అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాలని సూచించామని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెం. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు జిల్లా ప్రజలందరూ ఈ వర్షా కాలం లో జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## గుడుంబా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

### పలువురిపై కేసులు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బయ్యారం మండలంలోని చుంచు బంధం తండా, కోయగూడెం గ్రామాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా రవాణా చేస్తున్నటువంటి ధరావత్ రామ్కి మరియు ధరావత్ బాబురావులపై కేసు నమోదు చేసి 18 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొన్నట్లు అబ్కారీ సిఐ చిరంజీవి తెలిపారు.ఈ సందర్భంగా,సారా రవాణాకు,ఉపయోగిస్తున్నటువంటి రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని దాడుల్లో డిటిఎఫ్,ఎస్ ఐ మహబూబాబాద్ స్పెషల్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ పరిశుభ్రత నా బాధ్యత

### పంచాయతీ కార్యదర్శి శాంతకుమారి.



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, నర్సా తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న కార్యదర్శి శాంతకుమారి.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి, గ్రామాలలో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండడం వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని,నీరు నిల్వ ఉండడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, గ్రామ ప్రజలు నీటి నిల్వ సమస్యను కార్యదర్శికి చెప్పడం జరిగింది. సమస్యను తెలుసుకున్న కార్యదర్శి వెంటనే స్పందించి,దగ్గరుండి గ్రామ సిబ్బందితో సమస్యను పరిష్కరించడం జరిగింది.తొమ్మిది నెలలుగా గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో, కార్యదర్శి తన సొంత డబ్బులతో గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తూ,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులను రానివ్వకుండా,ముందు జాగ్రత్త చర్యలను తీసుకుంటుంది.ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేను ఉన్నానంటూ ప్రజలకు భరోసానివ్వడం జరిగింది.





## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చెయ్యాలి

### బాదావత్ సురేష్ చిన్నగూడూరు మండల సేవాలాల్ సేన సంఘం అధ్యక్షులు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): గత ప్రభుత్వంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేసిన వారికి మంజూరైన ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరాతు. కొత్తగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నుండి రుణాలు మంజూరు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తీగల బిక్షమయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన

### చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ తండ్రి బిక్షమయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వివోఏ గా పని చేస్తున్న తీగల సునీత శ్రీనివాస్ లను, శ్రీనివాస్ తమ్ముళ్లు అయినా వెంకన్న యాకన్నలను అదేవిధంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి బిక్షమయ్య గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, గోపాల శ్రీనివాస్ రెడ్డి, గండి వీరేందర్ గౌడ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగాని రమేష్ గౌడ్



నెల్లికుదురు (గౌతమ్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగాని రమేష్ గౌడ్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని ఎవరూ కూడా చెరువులు, కుంటలు వద్దకు గానీ చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని కోరారు, వరద ఉధృతంగా ప్రవహించే ప్రాంతాల్లో ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వీయరక్షణ పొందాలని కోరారు

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లావుడియా వెంకటేష్ నాయక్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ లక్ష్మీదేవిపల్లి మండలం గడ్డి గుట్ట గ్రామానికి చెందిన లావుడియావెంకటేష్ నాయక్ నూ సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు శనివారం సేవలాల్ సేన కోర్ కమిటీ చైర్మన్ త్రీ సభ్య కమిటీ సభ్యులు ధారావత్ ప్రేమ్చంద్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ సేవలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ రేఖ్య నాయక్ లు నియ మా కాపు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లావుడియా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తానని సేవాలాల్ సేనగా బంజారాలకు చైతన్యవంతులు చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు తనకు అవకాశం ఇచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

**రోజు కూలి రూ 600 ఇవ్వాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరిపెడ మండల అధ్యక్షులు పుల్లూరు దేవయ్య**




మరిపెడ (గౌతమ్ న్యూస్): పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరిపెడ మండల అధ్యక్షులు పుల్లూరు దేవయ్య డిమాండ్ చేశారు శనివారం రోజున మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ల ఉకలు గ్రామంలో కూలిరెట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం దేవయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎండనక వాననక చలికి భరించి రోజుకు 8 గంటల నుండి 10 గంటల వరకు శ్రమిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న కూలీలకు శ్రమకు తగ్గ ఫలితం అందరం లేదని ప్రభుత్వ పాలకులు మారుతున్నారు కానీ రెక్కాడితే డొక్కాడని కూలీల బతుకులు మారడం లేదని వారన్నారు తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 లో వేతనాలు పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ వేసి అమలు చేయకుండా తొక్కి పెట్టిందని నేడున్న ప్రభుత్వం పెరిగిన ధరలు కనుగుణంగా కనీస వేతనాల జీవో సవరించి కూలి రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తప్పెట్ల వెంకటయ్య వీరమ్మ రాములమ్మ చెన్నమ్మ నరసమ్మ లక్ష్మణ్ రామన్న ప్రశాంత్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ఘనంగా ఈ - కిడ్స్ " రెడ్ కలర్ డే " వేడుకలు





యన్టీఆర్ జిల్లా నందిగామ (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం రైతుపేట లో గల నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యం లో చిన్నారులు సంతోషంగా గడపడం కోసం ఈ - కిడ్స్ " రెడ్ కలర్ డే " వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఎంతో సందడిగా ఎరుపు రంగు దుస్తువులను






ధరించి టెడ్డిబేర్, ఎరుపు రంగు బొమ్మలు, ఎరుపు రంగు పువ్వులు, ఎరుపు రంగు బెలూన్లు తదితర ఎరుపు వస్తువులను ప్రదర్శించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమార్ స్వామి మాట్లాడుతూ చిన్నపిల్లలను రంగుల ప్రపంచంలో మంత్రముగ్ధులను చేసేందుకు వినూత్నంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. పవన్ కుమార్, ఈ - కిడ్స్ కో - ఆర్డినేటర్ హెప్సీబ, ఈ - కిడ్స్.వైస్.ప్రిన్సిపల్ చంద్ర హారిక, ఎ.ఓ. మహేష్ , ఉపాధ్యాయులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్రతి మూడో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ**



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): శనివారం జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల మాధవాపురం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసినాము. సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులు ప్రధాన భాగస్వామ్యులై ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, డిజిటల్ ప్యానల్స్ చే విద్యా బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలపై ఉన్న అపోహలు తొలగిపోవాలని, ఉన్నత విద్యావంతులు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని, విద్యార్థులందరూ "ఇంటింటా చదువుల పంట" ఏపీపీ ను డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. తల్లిదండ్రులకు పిల్లల విద్యా ప్రగతిని సమావేశంలో వివరించడం జరిగింది. ప్రతి



విద్యార్థికి తమ ఇంట్లో రీడింగ్ కార్నర్ (చదివే మూలని) ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి నెల జరిగే సమావేశానికి తప్పనిసరిగా తల్లిదండ్రులు హాజరుకావాలని కోరినారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోడుసు వీరలక్ష్మి, స్నేహలత, నాగయ్య, రమాదేవి, సౌభాగ్య, సుజాత మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసినారు.

# రాయల చంద్రశేఖర్ సంతాప సభలను నిర్వహించండి

**సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్)ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న**



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంద) కేంద్ర కంట్రోలింగ్ కమిషన్ చైర్మన్,సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం)జాతీయ కన్వీనర్ రాయల చంద్రశేఖర్ సంతాప సభలను జులై 25 వరకు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్)ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. రాయల చంద్రశేఖర్ జూలై 16న రైలు ప్రమాదంలో మరణించారని ఆయనను స్మరిస్తూ జులై 25 వరకు గ్రామ గ్రామాన సంతాప సభలు, జులై 28న ఖమ్మంలో జరుగు రాష్ట్రస్థాయి సంతాప సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాయల చంద్రశేఖర్ చిన్నతనం నుండే విప్లవోద్యమంలో దూకి విద్యార్థి దశలో విద్యారంగ సమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించాలని ఆనాడు జరిగిన విద్యార్థి ఎన్నికలలో వరుసగా ఎన్నికైన అని అన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో రహస్య జీవితాన్ని గడుపుతూ పశ్చిమగోదావరి ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లా అడవులలోఆదివాసీ, ఇతర పేదల్లో పనిచేశాడని ఆ సందర్భంలో అనేక దాడులను నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్నాడని అన్నారు. ఇల్లందు విప్లవద్యమంలో, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తన నివాసాన్ని ఏర్పాటు చేసుకొని ఆదివాసీలు, గిరిజనులు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడే వాడని గుర్తు చేసుకున్నారు. పోడు భూములకు పట్టాల కోసం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం, పెంకు ఫ్యాక్టరీ కార్మికుల వేతనాల పెంపు కోసం, తునికాకు రేట్లు, వ్యవసాయ కూలీల రోజు కూలి పెంపు తదితర ఎన్నో పోరాటాలలో ముఖ్యమైన భూమిక పోషించాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన రైతు నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చటానికి నూతన లేబర్ కోళ్ల తీసుకొచ్చిందని, ఇంటికో ఉద్యోగం హామీ మరిచిందని ప్రజలంతా పోరాటాలకు సిద్ధమవుతుంటే నాయకత్వం వహించే అపార అనుభవం ఉన్న రాయల చంద్రశేఖర్ లేకపోవడం తీరని లోటు అన్నారు. దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్.కె.ఎం) ఆధ్వర్యంలో జరుగుతున్న దీర్ఘకాలిక ఐక్య ఉద్యమాలకు జాతీయస్థాయిలో కన్వీనర్ గా పనిచేసిన చంద్రశేఖర్ ఆ ఉద్యమాలలో ఆయన లేని వెలితి నేడు కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల లోపు రుణమాఫీ హామీని అనేక కోరీలతో అమలు చేయకుండా కుట్రలు చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల హామీలు అమలులో పూర్తిగా విఫలమైందని పార్టీ ఫిరాయింపులకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రజా సమస్యల పరిష్కారానికి ఇవ్వడం లేదని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యం తదితరులు ప్రసంగించారు.

# అసెంబ్లీ సమావేశాలలో ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రకటించండి

**ఆర్టీసీ ఐఎన్టీయూసీ ఎస్.డబ్ల్యూ.యూ నర్సంపేట డిపో నాయకుడు గొలనకొండ వేణు**



నర్సంపేట (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆసరా ఫించిండ్లు, ఏక కాలంలో రైతులకు రికార్డ్ స్థాయిలో 2 లక్షల రుణ మాఫీ చేస్తూ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ.. అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం ఐనటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీనం ఆపాయింటెడ్ డేట్ ను కూడా ఈ జూలై 23 నుండి జరుగు అసెంబ్లీ సమావేశాలలో సగర్వ%శీ%గా ప్రకటించి యావత్ టీజీఎస్ ఆర్టీసీ కార్మికులకు కానుకగా అందించి ఆర్టీసీ కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్టీయూసీ- స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్ డబ్ల్యూ యూ) నర్సంపేట డిపో నాయకుడు గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి శనివారం పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశాడు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరు బలంగా కోరుకున్నారని, ఆ కల నెరవేరడంతో ఆర్టీసీ కుటుంబాలు సైతం పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారని ఆయన గుర్తు చేశాడు. 90% శాతం పూర్తి అయ్యి, అడుగు దూరంలోనున్న ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్ కోసం యావత్తు తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ప్రతి రోజు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. కావున ఈ నెల 23 మంగళవారం నుండి జరుగు అసెంబ్లీ సమావేశాలలో విలీనం అపాయింటెడ్ డేట్ ను ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ మేరకు ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కుటుంబాలు జీవితాంతం ఋణపడి ఉంటాయని వేణు అన్నారు.

## మైక్రోసాఫ్ట్ సమస్యపై స్పందించిన: సీఈవో సత్య నాదెళ్ల




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతక సమస్య ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా భారత్ సహా ప్రపంచంలోని చాలా దేశాల్లో పలు రంగాలపై తీవ్ర ప్రభావం పడింది. బ్యాంకింగ్ మొదలు విమానాయన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ప్రయాణి కులకు మ్యానువల్ టికెట్స్ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. కంప్యూటర్లలో బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ కనిపించడంతో సిస్టమ్‌లు షట్‌డౌన్ / రీస్టార్ట్ అయ్యాయి. అయితే ఈ సమస్యను గుర్తించిన మైక్రోసాఫ్ట్ పరిష్కారానికి వేగంగా స్పందించారు. క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ చేయడం వల్ల ఈ సమస్య వచ్చినట్లు మైక్రోసాఫ్ట్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సమస్యపై సంస్థ సీఈఓ సత్య నాదెళ్ల స్పందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.. క్రౌడ్ స్ట్రైక్ విడుదల చేసిన అప్‌డేట్ కారణంగా ప్రపంచవ్యా ప్తంగా కంప్యూటర్లలో సాంకేతిక సమస్య తలెత్తింది. సమస్యను గుర్తించమన్నారు.. దీనికి సంబంధించి క్రౌడ్ స్ట్రైక్‌తో కలిసి పనిచేస్తు న్నాం. కస్టమర్లకు అవసరమైన సాంకేతిక సహాయం, మద్దతు సమకూర్చేలా, సిస్టమ్‌లను సాధారణ స్థితికి తెచ్చేం దుకు ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే మొదట్లో హ్యాకింగ్ కారణంగానే ఇలా జరిగిం దంటూ సోషల్ మీడియాలో కొంతమేర చర్చ జరిగింది. అయితే కంపెనీ అలాంటిది ఏం లేదని. అప్‌డేట్‌లో భాగంగా తలెత్తిన చిన్న సాంకేతిక సమస్య అని తెలిపారు. జీవితంలో తొలి సారి పెన్నుతో రాసిన ఫ్లైట్ టికెట్‌ను పొందామని కొందరు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. అయితే మైక్రోసాఫ్ట్‌లో ఇలాంటి సమస్య 1999లో ఓసారి తలెత్తిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల్లో తగ్గుదల




జూన్ త్రైమాసికంలో 3.24 శాతం తగ్గుదల న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన అన్ని రంగాల ఎగుమతులు డీలా పడుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు 3.24 శాతం పడిపోయి 5.88 బిలియన్ డాలర్ల (రూ.49వేల కోట్ల)కు పరిమితమయ్యాయి. ఎర్ర సముద్ర సంక్షోభం కారణంగా సరుకు రవాణా ఖర్చు పెరగడం, బియ్యం ఎగుమతులపై ఆంక్షలు, విదేశాల్లో మొక్కజన్నకు ధర తగ్గడం తదితర కారణాల వల్ల ఎగుమతుల్లో తగ్గుదల చోటు చేసుకుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) కింద ఉన్న మాంసం, పాలు, పౌల్ట్రీ ఉత్పత్తులు, తాజా పండ్లు, కూరగాయల ఎగుమతులు పెరిగాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ ప్రకారం.. గడిచిన తొలి త్రైమాసికంలో బియ్యం ఎగుమతులు స్వల్పంగా 0.46 శాతం తగ్గి 2.82 బిలియన్ డాలర్లు (రూ.23.600 కోట్లు)గా నమోదయ్యాయి. బాస్మతి బియ్యంకు గ్లోబల్ డిమాండ్ ఉండటంతో 202425 ఏప్రిల్జ్ జూన్ త్రైమాసికంలో 13 శాతం పెరిగి 1.03 బిలియన్లకు చేరుకున్నాయి. ఇదే సమయంలో బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై ఆంక్షల కారణంగా 13 శాతం 1.06 బిలియన్లు (రూ.8874 కోట్లు)గా నమోదయ్యాయి. గత సంవత్సరం, దేశీయ సరఫరాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తెల్ల, బ్రోకెన్ రైస్ ఎగుమతులపై నిషేధం విధించింది. పార్బాయిల్డ్ రైస్‌పై 20 శాతం రవాణా సుంకాలను విధించింది. గత అక్టోబర్ నుండి బాస్మతి బియ్యం ఎగుమతులపై కనీస ఎగుమతి ధరను టన్నుకు 950 డాలర్లు (రూ.80వేలు)గా నిర్ణయించింది. అంతర్జాతీయ ధరల కారణంగా మొక్కజన్నతో సహా ఇతర తృణధాన్యాల ఎగుమతులు 76 శాతం తగ్గి 251 మిలియన్లకు పడిపోయాయి. వేరుశెనగ ఎగుమతులు 16 శాతం క్షీణించి 136 మిలియన్లుగా, పప్పు ధాన్యాలు 5 శాతం తగ్గి 143 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆరు నెలల తర్వాత తాము గత సంవత్సరం ఎగుమతులను అధిగమించగలుగుతామని వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రాజేష్ అగర్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## పుట్టినరోజు సందర్భంగా 15వ సారి రక్తదానం చేసిన పుల్ల ప్రవీణ్ కుమార్




హనుమకొండ (గౌతమ్ న్యూస్): హనుమకొండ జిల్లాకు పెద్దమ్మగడ్డకు చెందిన పుల్ల ఎల్లమ్మ - కొమురయ్య దంపతుల కుమారుడు " పుల్ల ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు " సందర్భంగా గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పటల్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న డెలివరీ పేషెంట్ అఖిలకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం ఉండగా , బి పాజిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతూ కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్ రాజు ) సంప్రదించగా , వెంటనే బి పాజిటివ్ రక్తదాత పుల్ల ప్రవీణ్ కుమార్ కు సమాచారం ఇవ్వగా తన పుట్టినరోజు సందర్భంగా వెంటనే స్పందించి గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ మెటర్నిటీ హాస్పటల్ హనుమకొండ కు వెళ్ళి 15వ సారి రక్తదానం చేయడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన " పుల్ల ప్రవీణ్ కుమార్ " ను బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కానిస్టేబుల్ బొట్టు వేణు , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , తూనం రాము లు అభినందించడం జరిగింది.

## చేనేత, జౌళిశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్

చేనేత, జౌళిశాఖలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. మొత్తం 30 ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ వెల్లడించారు. వాటిలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ 8, టెక్స్‌టైల్ డిజైనర్ ఉద్యోగాలు 22 ఉన్నట్టు పేర్కొన్నారు. ఐఐహెచ్‌టీ నుంచి చేనేత టెక్నాలజీలో డిప్లొమో చేసిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులని ఆమె తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో పాటు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని , ఎంపికైన అభ్యర్థులు తాత్కాలిక పద్ధతిన మూడు సంవత్సరాల పాటు పనిచేయాల్సి ఉంటుందని శైలజారామయ్యర్ స్పష్టం చేశారు.

## సర్కారు నిర్లక్ష్యం వల్లే పెద్దవాగుకు గండి.. ఆగ్రహం వ్యక్తం చేసిన హరీశ్‌రావు

అశ్వరావుపేట పెద్దవాగుకు గండి, కట్ట కొట్టుకుపోయిన ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే



హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగానే పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని మండిపడ్డారు. రైతులు హెచ్చరించి నప్పుడే జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమై గేట్లు తెరిచి ఉంటే రూ.వందకోట్ల నష్టం జరిగేది కాదన్నారు. కట్టమీద నుంచి నాలుగైదు గంటల పాటు నీళ్లు పొంగిపొర్లుతుంటే గేట్లు ఎత్తకుండా అధికారులు ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. మూడు గేట్లుంటే.. రెండు గేట్లే ఎత్తడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పెద్దవాగు ప్రాజెక్టు బద్దలై.. గుమ్మడివల్లి గ్రామాన్ని ముంచేసి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం ప్రదర్శించి వందల మంది గిరిజన బిడ్డల ప్రాణాలు ఫణంగా పెట్టారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పెద్దవాగు ప్రాజెక్టు తెలంగాణ భూభాగంలోనే ఉన్నదని, పర్యవేక్షణ చేస్తున్నది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులేనన్నారు. ప్రాజెక్టుకు గండి పడడంతో గుమ్మడివల్లి, రంగాపురం, కోయరంగాపురం, బుచ్చువారిగూడెం, నారాయణపురం గ్రామాల్లో తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలతోపాటు, పశుసంపదకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు ఘటన ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రక్షించండని అధికారులకు ఫోన్ చేసినా కనీస స్పందన లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హెలికాప్టర్లు సరైన కాలంలో రాకంటే ఆ రోజు వరదలో చిక్కుకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీరు దారుణమన్న హరీశ్ రావు, ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండు రోజులైనా మంత్రులకు తీరిక దొరకలేదా? అంటూ నిలదీశారు. ముగ్గురు మంత్రులుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒరగబెట్టింది ఏమిటని నిలదీశారు. ఇసుకమేట వేసిన ప్రతి ఎకరాకు రూ.25వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం కింద ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉచితంగా విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సరఫరా చేయాలని.. పశువులు కోల్పోయిన రైతులకు ప్రకృతి వైపరీత్య నిధి నుంచి ప్రభుత్వం వెంటనే సహాయం హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కారణాలు గుర్తించేందుకు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేందుకు ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ప్రభాకర్‌రావును రప్పించేందుకు రెడ్‌కార్నర్ నోటీసులు




హైదరాబాద్, : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పరారీలో ఉన్న మాజీ ఐపీఎస్‌లు ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావుల మీద రెడ్‌కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. సీబీఐ సాయంతో తెలంగాణ సీఐడీ ఈ నోటీసుల్ని జారీ చేయించింది. తద్వారా ఇంటర్‌పోల్ ద్వారా వాళ్లను స్వదేశానికి రప్పించాలని చూస్తోంది. ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్‌రావు అరెస్ట్ అయిన వెంటనే ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విదేశాలకు వెళ్లిపోయారు. ఈ కేసును విచారించిన ప్రత్యేక బృందం(సిట్).. ప్రణీత్‌రావు వాంగ్మూలం ఆధారంగా ప్రభాకర్‌రావు కనుసైగల్లోనే ట్యాపింగ్ వ్యవహారమంతా జరిగిందని నిర్ధారించుకుంది. ఏ1గా ప్రభాకర్‌రావు పేరును చేర్చింది. అటుపై ఆయన అమెరికాలో ఉన్నట్లు గుర్తించింది. అయితే.. ఈలోపు ప్రభాకర్‌రావుపై నాన్ బెయిలబుల్ వారెంట్లు, లుక్ అవుట? నోటీసులు జారీ అయ్యాయి. అయితే తనకు ఆరోగ్యం బాగోలేదని, ఇప్పట్లో హైదరాబాద్ రాలేనని ప్రభాకర్‌రావు బదులు పంపించారు. కావాలంటే వర్చువల్‌గా విచారణకు హాజరవుతానని తెలియజేశారు. ప్రభాకర్‌రావు పంపిన లేఖను పోలీసులు నాంపల్లి కోర్టు దృష్టికి తీసుకెళ్లగా.. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రభాకర్‌రావుతో పాటు ఈ కేసులో ఏ6గా ఉన్న శ్రవణ్ కుమార్‌ను కూడా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే శ్రవణ్ ఆచూకీని గుర్తించలేకపోయామని పోలీసులు కోర్టుకు తెలియజేశారు. దీంతో ఏపీ సీఐడీ సాయంతో సీబీఐ ద్వారా ప్రభాకర్‌రావు, శ్రవణ్ మీద రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయించింది సిట్. ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావును విచారిస్తే కీలక విషయాలు బయటకు వస్తాయని దర్యాప్తు బృందం భావిస్తోంది. ఎలాగైనా ఆయన్ని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇంటర్‌పోల్ సాయం కోరే ప్రయత్నాల్లో ఉంది. త్వరలో ప్రత్యేక దర్యాప్తు అధికారుల బృందం అమెరికాకు వెళ్లే అవకాశం కూడా ఉందని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. గతంలోనే ప్రభాకర్‌రావు మీద రెడ్‌కార్నర్ నోటీసులు జారీ అయ్యాయని మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే ఆ టైంలో అధికారులు అదంతా ఉత్తదేనని తేల్చారు. రెడ్ కార్నర్ నోటీసులు.. ఇతర దేశాలకు పరారైన నిందితుల్ని కోర్టు విచారణ కోసం రప్పించేందుకు లేదంటే దోషుల శిక్ష అమలు కోసం రప్పించేందుకు జారీ చేసే నోటీసులు రెడ్ కార్నర్ నోటీసులు. ప్రపంచంలో ఉన్న 195 దేశాల జాతీయ దర్యాప్తు సంస్థల ఒప్పందం మేరకే ఈ వ్యవహారం నడుస్తుంది. ఇందుకోసం ఇంటర్‌పోల్ మధ్యవర్తిత్వం వహిస్తుంది. భారత్‌లో సీబీఐ సంస్థ రెడ్ కార్నర్ నోటీసుల జారీ, నిర్వహణను చూసుకుంటుంది.

## శ్రీశైలం దిశగా కృష్ణమ్మ పరుగులు..
## భారీగా పెరిగిన వరద ప్రవాహం



ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. గతవారం రోజులుగా కురుస్తోన్న వర్షాలకు కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణ్‌పూర్ జలాశయాలు నిండిపోయాయి. దీంతో నీటిని విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి జలాశయానికి వచ్చిన నీటి వచ్చినట్టే దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయానికి లక్షకు పైగా క్యూసెక్కుల వరద వస్తుండగా.. జూరాల వైపు 80 వేల క్యూసెక్కులకు పైగా ప్రవాహాన్ని విడుదల చేస్తున్నారు. జూరాలకు ఎగువ నుంచి వస్తున్న వరదను దృష్టిలో పెట్టుకుని ఆ నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి శ్రీశైలం దిశగా వరద సాగుతోంది. జూరాల సామర్థ్యం 9.6 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 7 టీఎంసీలగా పైగా నీరు ఉంది. ఎగువ నుంచి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో జూరాల నుంచి కిందికి నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల జలాశయం నుంచి వరద నీరు శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరిగింది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి జూరాల ప్రాజెక్టు నుంచి 82,398 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుండగా.. ఔట్‌ఫ్లో నిల్‌గా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని అధికారులు నిలిపివేశారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 813 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 36.08 టీఎంసీలుగా ఉంది. రాబోయే రెండు రోజుల్లో శ్రీశైలం జలాశయంలో భారీ స్థాయిలో నీటి నిల్వ పెరిగే అవకాశం ఉంది.

## ఈ నెల 25న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 25వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-2025 ఏడాదికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. వాస్తవిక అంచనాలతో బడ్జెట్‌ను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక శాఖను ఆదేశించింది. 25న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అయ్యి ప్రతిపాదనలపై చర్చించి బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. ఈ నెల 23 నుంచి ప్రారంభం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. మరోవైపు మండలి సమావేశాలు 24వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి అసెంబ్లీ సెక్రటరీ ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది రాష్ట్ర ఆదాయం, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్ల వరకు చేరే అవకాశాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈనెల 23న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున వెంటనే రాష్ట్ర బడ్జెట్‌కు నిధుల కేటాయింపుపై తుదిరూపు ఇవ్వనున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలు కలిపి రూ.60 వేల కోట్లకు పైగానే ఉండవచ్చని ప్రాథమిక అంచనా.

## మూసీని అభివృద్ధి చేసే బాధ్యత నాది



మూసీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ గోపన్ పల్లి ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యంగా మూసీని అభివృద్ధి చేసే బాధ్యత తనదని.. ఇందుకు సంబంధించి ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లతో పనులు చేస్తాం. హైదరాబాద్ అభివృద్ధికి హైడ్రా వ్యవస్థను తీసుకువస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి నగర అభివృద్ధికి మరింత చేయూతనిచ్చేలా ఉన్నతంగా తీర్చిదిద్దుతామని సీఎం అన్నారు. మూసీ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం లక్షా 50 వేల కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దినప్పుడే ఇక్కడ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వచ్చాక గోపన్ పల్లి లాంటి ప్రాంతాలు ఎంతో ప్రగతి సాధించాయని, ఇక్కడ ఎకరా రూ. 100 కోట్లు పలుకుతుందని అన్నారు. మూసీని చూస్తే లండన్ ను తలపించాలని అన్నారు. మూసీ అభివృద్ధిని చూస్తేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వచ్చేలా తీర్చిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# మహిళా కార్మికులు బానిసలా...



గ్రామీణ భారతదేశంలో కళాశాల విద్య కోసం వెళ్లే మహిళల సంఖ్య కూడా పెరిగింది. ఈ పరిస్థితిలో బహుళజాతి బ్రాండ్ల మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాను, ఇతర వినియోగ వస్తువులను విదేశీ మార్కెట్లకు తయారు చేయడం, అసెంబ్లింగ్ చేయడం, సరఫరా చేయడం వంటి పనులలో అసెంబ్లీ లైన్లలో కంపెనీలు మహిళా కార్మికులను నియమిస్తున్నాయి.. తక్కువ వేతనం చెల్లించే ఇలాంటి అసెంబ్లింగ్ శ్రామిక శక్తిలో 80 శాతం మహిళలు ఉన్నారు. మహిళలు అత్యంత వేగంతో విరామం లేకుండా పని చేసేలా కఠినమైన పర్యవేక్షణలో పని చేయిస్తున్నారు. ఏ సమయంలోనైనా వారికి రెండు రోజుల కంటే ఎక్కువ సెలవులను అనుమతించడం లేదు. ఏదైనా సెలవు పొడిగిస్తే వారు ఉద్యోగాలు కోల్పోతున్నారు. కంపెనీ రిక్రూటర్ కాంట్రాక్టర్లు దేశం లోని చిన్న నగరాలు పట్టణాలలోని కాలేజీలను సందర్శించి, పాస్ ఔట్ గ్రాడ్యుయేట్‌లకు సాధారణ సంపాదనతో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. కంపెనీకి, మహిళలను నియమించుకోవడంలో స్పష్టమైన ప్రయోజనం ఉంది. వారు సున్నిత పరికరాలను అసెంబుల్ చేయడానికి ఎక్కువ గంటలు కేంద్రీకరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. పైగా వారు మగ కార్మికుల కంటే తక్కువ విరామం తీసుకుంటారు. ముఖ్యంగా, పురుషులకు చెల్లించే దానికంటే తక్కువ వేతనాలతో మహిళలు పని చేయటానికి సిద్ధపడుతున్నారు. కొన్ని కంపెనీలు 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను మాత్రమే నియమిస్తున్నాయి.

### హాస్టల్స్ కాదు జైల్లు

వారికి ఉచిత వసతి, బోర్డింగ్ హామీ ఇచ్చినప్పటికీ, అయితే వాస్తవికత ఏమిటంటే, కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టర్లచే నిర్మించబడిన జైళ్ల వంటి హాస్టళ్లలో నివసించడానికి మహిళల కార్మికులను ఒత్తిడి చేస్తున్నాయి. కుటుంబాలకు దూరంగా ఉండే వీరిని, భద్రత పేరుతో హాస్టళ్లలో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. మహిళలు తమ హాస్టళ్ల నుండి బయటకు వెళ్లడానికి, విరామ కార్యక్రమాల కోసం బయటకు వెళ్లడానికి అనుమతించడం లేదు బయటి నుండి ఎవరికీ ప్రవేశం లేదు. వారి దినచర్య కేవలం ఫ్యాక్టరీలో పని చేసి మరల హాస్టల్ తిరిగి రావడం మాత్రమే. మహిళా ఉద్యోగులను ఒక గదిలో ఆరుగురిని కుక్కుతున్నారు. పగటిపూట చాలా గంటలు నీరు లేకుండా, అపరిశుభ్రంగా, అధ్వానంగా ఈ హాస్టల్స్ ఉంటాయి. దీంతో మహిళలు హాస్టల్‌లో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను ఉపయోగించరు. ఫ్యాక్టరీకి చేరుకునే వరకు వేచి ఉంటారు. హాస్టల్ లోని నివాసితులకు అందించే ఆహారం కూడా అపరిశుభ్రంగా ఉంటుంది. హాస్టళ్లలో జీవన పరిస్థితులు సంతృప్తికరంగా లేవని వారు బాధ పడుతూనే ఉన్నారు.

### అసెంబ్లింగ్ మహిళా కార్మికులు

ముంబై, హైదరాబాద్, ఇతర ప్రధాన మహానగరాల ఉపగ్రహ పట్టణాలలో వందలాది కర్మాగారాలు ఉన్నాయి. పెద్ద నగరాల నుండి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫ్యాక్టరీ హబ్‌లలో ఉన్న కంపెనీలు అసెంబ్లీ లైన్‌లో మహిళలను నియమించుకుంటాయి. ఫోన్‌లు, అచ్చుపోసిన ఆహార నిల్వ కంటైనర్‌లు, విదేశాలకు రవాణా చేసే ఇతర గృహోపకరణాల ఉత్పత్తిలో మహిళా కార్మికులకు కనీస వేతనాల కంటే తక్కువ వేతనం ఇస్తున్నారు. ఒక ఫ్యాక్టరీలో, 12 సంవత్సరాలకు పైగా పనిచేసిన వారికి నెలకు రూ.12,000 చెల్లిస్తారు. వీరికి పెన్షన్ వంటి ఉద్యోగుల ప్రయోజనాల రక్షణ బాధ్యతలను తప్పించుకుంటాయి. కాంట్రాక్టు పద్ధతిలో ఒకేసారి పదకొండు నెలల పాటు నియమించుకొని కొన్ని రోజుల విరామం తర్వాత తాజా ఒప్పందంపై మళ్లీ నియమిస్తున్నారు. చైనా స్థానంలో ప్రపంచ కర్మాగారంగా భారత్ మారాలని ఆకాంక్షిస్తున్న ప్రస్తుత పరిస్థితిలో, పెద్ద కంపెనీలు భారతదేశంలో తమ తయారీ అసెంబ్లింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయి. ఈ కంపెనీలు పెద్ద సంఖ్యలో మహిళలను నియమించుకుంటాయి. మహిళలు దోపిడీకి గురికాకుండా వారు ఆర్థిక, సామాజిక స్వావలంబన వైపు నడిచేలా అందరు కృషి చేయాలి.

# నీట్‌తో.. ఏపీకి చేటు



నీట్ ఆల్ ఇండియా కోటాలో ప్రవేశించడానికి ప్రతి రాష్ట్రం తమ ప్రభుత్వ మెడికల్ కాలేజీలల్లోని 15% సీట్లను ఆల్ ఇండియా కోటాకు కేటాయించాలి. 2018లో నీట్ ఆల్ ఇండియా కోటాలో ఆంధ్రప్రదేశ్ ప్రవేశించేటప్పుడు అది మనకు లాభదాయకం అవుతుందని ఇక్కడ ఉన్న విద్యావేత్తలు అందరూ భావించారు. అన్ని పోటీ పరీక్షల్లో తెలుగు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తుంటారు కనుక మన విద్యార్థులకు ఇక్కడ సీటు రాకపోయినా వేరే రాష్ట్రాలలో అధిక సంఖ్యలో ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని అనుకున్నారు. కానీ వాస్తవ గణాంకాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించి నీట్ ఆల్ ఇండియా కోటా వల్ల కలుగుతున్న లాభనష్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి మన రాష్ట్ర విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సముచిత నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. గత సంవత్సరం (2023)లో జరిగిన ఆల్ ఇండియా కోటా మెడికల్ అడ్మిషన్లను విశ్లేషణ చేయగా ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చాయి. గత సంవత్సరం మన రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న మొత్తం సీట్ల (2935)లో 15% అనగా 440 సీట్లు ఆల్ ఇండియా కోటాకి కేటాయించారు. అయితే ఆల్ ఇండియా కోటాలో మన విద్యార్థులు పొందిన సీట్లు కేవలం 165. వారిలో 85 మంది మన రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో చేరారు. ఇతర రాష్ట్రాల్లో చేరిన మన విద్యార్థుల సంఖ్య కేవలం 80 మంది. మన రాష్ట్రం నుండి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్, జిప్మర్, బి హెచ్ యు లాంటి జాతీయ వైద్య కళాశాలలో చేరుతున్నారు. మనం 15% ఆల్ ఇండియా కోటా పూల్‌లో లేకపోయినా జాతీయ వైద్య కళాశాలలో ప్రవేశించే అర్హత మనకు ఉంటుంది.

### ఇక్కడి మెడికల్ కాలేజీలే మెరుగు..

జాతీయ వైద్య కళాశాలలో సీట్లు భర్తీ అయిన తర్వాత మన విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చేరడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కొద్దిమంది మాత్రం హైదరాబాదు, చెన్నై, బెంగళూరు. ఢిల్లీలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చేరుతున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, భోధనా విధానాలు మన రాష్ట్రం కన్నా మెరుగుగా లేకపోవడం వలన మిగిలిన విద్యార్థులంతా మన రాష్ట్రంలో ఉన్న ఆంధ్రా మెడికల్ కాలేజ్, రంగరాయ మెడికల్ కాలేజ్, గుంటూరు మెడికల్ కాలేజ్, కర్నూల్ మెడికల్ కాలేజ్, తిరుపతిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

### ఆల్ ఇండియా కోటాలో పోటీ తీవ్రం..

ఆల్ ఇండియా కోటాలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని కేవలం 15% సీట్లు మాత్రమే ఉంటాయి కనుక పోటీ చాలా తీవ్రంగా ఉంటుంది. 20 నుండి 25వేల ర్యాంకులకే జనరల్, ఓబీసీ మరియు ఈడబ్ల్యూఎస్ సీట్లన్నీ భర్తీ అయిపోతున్నాయి. అదే మన రాష్ట్రంలో 60 నుండి 70 వేల ర్యాంక్ వరకు జనరల్ సీటు వచ్చే అవకాశం ఉంది. కనుక ఇక్కడ సీటు రాని వారికి ఆల్ ఇండియా కోటాలో దేశంలోమరెక్కడా సీటు వచ్చే అవకాశం లేదు. ఉత్తరాది రాష్ట్రాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు చాలా తక్కువగా ఉండడం, విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం వలన అక్కడ పోటీ తీవ్రత మన కన్నా చాలా ఎక్కువగా ఉంది. కనుక ఆయా రాష్ట్రాల్లో మెడికల్ సీట్లు రాని విద్యార్థులు అందరూ మన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలోని 15% ఆల్ ఇండియా కోటా సీట్లలో జాయిన్ అవుతున్నారు. దీని వలన మనం నికరంగా 250 మెడికల్ సీట్లను కోల్పోతున్నాము. గతంలో ఆల్ ఇండియా కోటాలో రెండవ రౌండ్ తర్వాత మిగిలిన సీట్లను ఆయా రాష్ట్రాలకే తిరిగి ఇచ్చేవారు. అప్పుడు మనకు దాదాపు 100 సీట్లు వరకు తిరిగి వచ్చేవి, కానీ ప్రస్తుతం ఆఖరి సీటు వరకు కేంద్ర ప్రభుత్వమే భర్తీ చేస్తుంది.

### నిపుణుల కమిటీ వేయాలి..

ఈ నష్టం పీజీ మెడికల్ సీట్లలో చాలా ఎక్కువగా ఉంది. పీజీ స్థాయిలో మనం ఆలిండియా కోటాకి మన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న 50 శాతం సీట్లను కేటాయిస్తున్నాము. అక్కడ కూడా ఇవే కారణాలవల్ల ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న మన విద్యార్థుల సంఖ్య చాలా స్వల్పంగా ఉంది. ఇకనైనా మన రాష్ట్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించి నీట్ ఆల్ ఇండియా కోట వల్ల కలుగుతున్న లాభనష్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి మన రాష్ట్ర విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సముచిత నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లా




ప్రభుత్వం నడిపే ఫ్యాక్టరీల్లో, సంస్థలలో రిజర్వేషన్లు ఇష్టానుసారంగా అమలు చేయవచ్చు. కానీ ప్రైవేటు రంగంలోని ఫ్యాక్టరీలలో పెట్టుబడి, కష్టం, నైపుణ్యం, ఆటుపోట్లు, అన్నీ వ్యక్తిగతమైనవి. ఏ దేశంలోనైనా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఇదే సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన కార్మిక రూల్స్‌ను ఫ్యాక్టరీ యాజమాన్యాలు అమలు చేయవలసిందే. కార్మిక కుటుంబాలకు విద్యా ,వైద్యం, పెన్షన్ ఇత్యాది సౌకర్యాలను ఫ్యాక్టరీల యాజమాన్యం సమకూర్చవలసిందే. కానీ, మేము పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇచ్చాం కదా, మేము చెప్పిన మావాళ్ళకి మీ ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు ఇవ్వాలి అని యాజమాన్యంపై ఒత్తిడి చేసే హక్కు ప్రభుత్వానికి ఉండదు. కర్ణాటక రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన ప్రజలే పనిచేయాలని నిబంధన పెట్టడం రాజ్యాంగ విరుద్ధమైన చర్య. గతంలో మహారాష్ట్రలో మరాఠీలు మాత్రమే ఉద్యోగాలు, వ్యాపారాలు చేయాలి అని హుకుం జారీ చేసిన శివసేన పార్టీని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించారు. వాస్తవంగా ఇలాంటి పని విషయంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కువైట్, సౌదీ ఇలాంటి దేశాలు శాసనాలు చేస్తే, ఆయా దేశాల్లో ఉద్యోగులైన భారతీయుల పరిస్థితి ఏమిటి?

### యూటర్న్ తప్పదా?



ప్రజలను కులాల వారీగా, మతాలవారీగా ప్రాంతాలవారీగా, భాషలవారీగా విభజించి, ఓటు బ్యాంకు రాజకీయాలు నడపడంలో కాంగ్రెస్ పార్టీది అందె వేసిన చేయి అంటే అతిశయోక్తి కాదేమో! అమలుకు అసాధ్యమైన ఉచిత హామీలు గుప్పించి, పోయిన సంవత్సరం కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంది. తాజాగా ప్రవేట్ రంగంలో నూరు శాతం రిజర్వేషన్లుసి.డి ఉద్యోగాల విషయంలో కన్నడీయులకు కేటాయించాలంటూ, క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దేశ ప్రజలను ఆశ్చర్యచకితులు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ అనాలోచిత నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు నిరసిస్తూ, ప్రింట్ మీడియా ,ఎలక్ట్రానిక్ మీడియాలో వ్యాఖ్యలు చేయడంతో, ఈ విషయంలో సిద్ధరామయ్య ప్రభుత్వం యూటర్న్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి.

### ప్రైవేట్‌లో అన్నీ వ్యక్తిగతమైనవే

వాస్తవంగా సిద్ధరామయ్య ప్రభుత్వం ఇచ్చిన ఉచిత హామీలను అమలు చేయడానికి తగినంత ధనం ఖజానాలో లేదనే విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా ఉచిత హామీలకు కొంత కోత విధించక తప్పడం లేదు. ఈ విషయంలో ప్రజల నుండి వ్యతిరేక వస్తుందనే ఉద్దేశంతో కొత్త పల్లవి తో రాష్ట్రంలోని ఫ్యాక్టరీల్లో గ్రూప్ సి, డి ఉద్యోగాలన్నీ కన్నడీలకు కేటాయించాలని నిర్ణయాన్ని తెరమీదకి తెచ్చింది. వాస్తవంగా ఇది అమలుకు అసాధ్యమైన పని అని కాంగ్రెసులో ఉండే మేధావులకు తెలుసు. కానీ ప్రజలను మభ్య పెట్టాలిగా! ప్రభుత్వం నడిపే ఫ్యాక్టరీల్లో, సంస్థలలో రిజర్వేషన్లు ఇష్టానుసారంగా అమలు చేయవచ్చు. కానీ ప్రైవేటు రంగంలోని ఫ్యాక్టరీలలో పెట్టుబడి, కష్టం, నైపుణ్యం, ఆటుపోట్లు, అన్నీ వ్యక్తిగతమైనవి.

### ఓటు బ్యాంకు రాజకీయాలతో తిరోగమనం

మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'ఇండియా' కూటమి దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసే ఉచిత హామీలను ఎన్నికల అజెండాలో పెట్టింది. కానీ, స్వదేశీయులు, విదేశీయులు ఎన్నో కుట్రలు పన్నినా ఎన్డీఏ కూటమి మూడోసారి ఘనవిజయం సాధించి, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హిందుత్వవాదమే వాస్తవిక జాతీయవాదంగా స్వీకరించిన బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి అధికారంలోకి రావడం మామూలు విషయం కాదు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఉచిత హామీలు ఇచ్చినప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని మూడోసారి తిరస్కరించారు. దేశ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో దేశ ప్రజల ముందుకెళ్తే భవిష్యత్తు ఎన్నికల్లో నైనా విపక్షాలు విజయం సాధించే అవకాశం ఉంది. అసంబద్ధమైన, అసాధ్యమైన, దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ఉచిత పథకాల హామీలతో కాదు.

## రైతులకు అలర్ట్.. వారికి రుణమాఫీ కాదు



హైదరాబాద్: తెలంగాణలో రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. ఒక్క కుటుంబంలో నాలుగు ఖాతాలు ఉంటే నాలుగు అకౌంట్స్‌కు రుణమాఫీ జరుగుతుందని కామెంట్స్ చేశారు. కాగా, మంత్రి తుమ్మల శనివారం సచివాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆనాడు దివంగత వైఎస్సార్ ప్రభుత్వంలో రుణమాఫీ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా రుణమాఫీ జరుగుతోంది. ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఆర్‌బీఐ తప్పిదాల వల్ల రుణమాఫీ రిజెక్ట్ అయితే 24 గంటల్లోనే వివరణ ఇస్తారు. రైతులు ఆందోళన చెందకండి. పాత పద్దతిలోనే రుణమాఫీ అమలు జరుగుతుంది. సాంకేతిక అంశాల కారణంగా ఇబ్బంది కలిగితే ప్రతీ బ్యాంక్ వద్ద అధికారులు అందుబాటులో ఉంటారు. ఒక్క కుటుంబంలో నాలుగు ఖాతాలు ఉంటే నాలుగు ఖాతాల్లో రుణమాఫీ జరగుతుంది. రుణమాఫీపై కొంత మంది కావాలనే రాజకీయం చేస్తున్నారు. వారి వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ మొత్తం సెప్టెంబర్ నెల పూర్తి అయ్యేలోపు రైతుల ఖాతాలోకి జమ అవుతాయి. మూడు లక్షల మంది రైతుల ఖాతాల్లో ఆధార్ సాంకేతిక సమస్య ఉంది. ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టే బడాబాబులు, ప్రజాప్రతినిధులకు రుణమాఫీ కాదు. ఒకేరోజు 500 ఖాతాల్లో రుణం డబ్బులు జమ అయ్యాయి. వాటిపై విచారణ జరుగుతుంది. ఐదారు కోపరేటివ్ సొసైటీ బ్యాంకుల రుణాలపై అనుమానాలు ఉన్నాయి. అవి రెండు వేల ఖాతాలు ఉన్నాయి. 44లక్షల రైతుల ఖాతాలు, 25లక్షల కుటుంబాలు ఉన్నాయి. వీరందరికీ రుణమాఫీ జరుగుతుంది' అని హామీ ఇచ్చారు.

### రేవంత్ సర్కారుపై గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు


## భయపెడుతున్నారంటూ కేటీఆర్



రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రాజ్యాంగాన్ని అడుగడుగునా తుంగలో తొక్కుతోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలు, ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గవర్నర్ రాధాకృష్ణన్‌కు కేటీఆర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అక్రమంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు. ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. ఫిరాయింపుపై న్యాయ ప్రక్రియ నడుస్తోందని గవర్నర్‌కు తెలిపామని.. సమస్యలపై గవర్నర్ వెంటనే స్పందించారని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలను, 8 మంది ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లోకి చేర్చుకుంటున్న విషయం గురించి గవర్నర్‌కు తెలిపినట్లు కేటీఆర్ చెప్పారు. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని, ఈ విషయంపై స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు గుర్తుచేశారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలకు కూడా గవర్నర్‌కు వివరించినట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులపై కక్ష కట్టిందని కేటీఆర్ విమర్శించారు. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు, కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఉద్యమ సమయంలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు ఉన్నాయని వ్యాఖ్యానించారు. హామీలను ప్రభుత్వం అమలు చేయట్లేదని గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రంథాలయాల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల్లో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ అన్నారని, జాబ్ క్యాలండర్‌పై వారు పత్రికల్లో ఇచ్చిన ప్రకటనలు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని కేటీఆర్ తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్స్ నోటిఫికేషన్స్‌ను రద్దు చేసి పోస్టులు పెంచి కొత్తవాటిని ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ విడుదల చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇవన్నీ గవర్నర్‌తో చర్చించినట్లు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే విధంగా ప్రధాన ప్రతిపక్షంగా పోరాడతామన్నారు.

### టీడీపీ పార్లమెంటరీ పార్టీ భేటీ..


## ఏపీకి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ నెల 22 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, లేవనెత్తిన అంశాలపై చర్చ చేపట్టారు. ఏపీకి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు ఎంపీలకు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంట పెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని చంద్రబాబు సూచనలు చేశారు. ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎంపీలు పోటీ పడి పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం సూచనలు చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్ర సాయం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీలో జగన్ ధర్నా చేయనున్నారన్న అంశంపై భేటీలో ప్రస్తావించారు. జగన్ గురించి, వైసీపీ గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదని పలువురు ఎంపీలు పేర్కొన్నట్లు సమాచారం. జగన్ గురించి ఒక్క క్షణం ఆలోచించే సమయాన్ని రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చించాలని ఓ మంత్రి సూచించారు. ఢిల్లీలో జగనేం చేస్తాడో ముఖ్యం కాదని.. మనమేం చేయాలనేదే ముఖ్యమని ఏపీ సీఎం చంద్రబాబు ఎంపీలతో చర్చించినట్లు తెలిసింది.

### చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం..

## ఆ నలుగురికి శాఖల కేటాయింపు



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు కార్యాలయంలోని నలుగురు అధికారులకు శాఖలను శనివారం ఖరారు చేసింది. వారు పర్యవేక్షించాల్సిన శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముద్దాడ రవిచంద్ర, ఏవీ రాజమౌళి, ప్రద్యుమ్న, కార్తికేయ మిశ్రాకు పలు విభాగాలను అప్పగించింది. ఇక నుంచి రవిచంద్ర సీఎం కార్యాలయం, సాధారణ పరిపాలన శాఖ, హోం, ఆర్థిక, ఎక్సైజ్, రెవెన్యూ, దేవాదాయ శాఖలను చూడనున్నారు. రాజమౌళికి, జలవనరులు, విద్యుత్, గనులు వ్యవసాయం, సీఎంఆర్ఎఫ్, ఫిర్యాదులు తదితర శాఖలను కేటాయించారు. అదేవిధంగా ప్రద్యుమ్నకు రవాణా, పురపాలక, పంచాయతీరాజ్, ఆర్టీజీఎస్, అటవీ, పౌరసరఫరాల శాఖలను, కార్తికేయకు ఐటీ, ఎస్ఆర్ఎస్ఐ వ్యవహారాలు, సమాచార పౌర సంబంధాలు, సీఎం ఢిల్లీ, విదేశీ పర్యటనలను చూడనున్నారు. ఇంకా ముమ్మందు కొన్ని శాఖలను ఇతరులకు కూడా కేటాయించే అవకాశం ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది.

# సొంతగూటి సమస్యలు!



సాగినంత కాలం మనంతటి వాళ్ళు మరొకరు లేరనుకోవడం సహజమే. సాగనప్పుడు కూడా సమైక్యంగా నిలిచి, సవాళ్ళను ఎదుర్కొన్నప్పుడే సత్తా తెలుస్తుంది. రాజకీయంగా, చట్టసభల్లో సంఖ్యాపరంగా కీలకమైన ఉత్తరప్రదేశ్ (యూపీ)లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కొన్నేళ్ళుగా తిరుగు లేకుండా సాగింది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తగిలేవరకు అత్యంత పటిష్ఠంగా కనిపించిన ఆ పార్టీ రాష్ట్రశాఖలో ఒక్కసారిగా ఇప్పుడు లుకలుకలు బయటకొస్తున్నాయి. ఎదురు లేని నేతగా గుర్తింపు తెచ్చుకున్న యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాటలకు మొదటిసారిగా సొంత పార్టీలోనే అసమ్మతి స్వరాలు వినిపిస్తున్నాయి. స్వయానా ఉపముఖ్యమంత్రే గొంతు పెంచడం, మంగళవారం ఢిల్లీ వెళ్ళి తమ పార్టీ జాతీయ అధ్యక్షుడితో సమావేశం కావడం, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కూడా దేశ రాజధానికి చేరి పార్టీ అధ్యక్షుడితో - ప్రధానితో విడివిడిగా భేటీ అవడం... ఈ పరిణామాలన్నీ పార్టీలో అంతా సవ్యంగా లేదని తేటతెల్లం చేస్తున్నాయి. యూపీలో 10 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు త్వరలో రానున్న వేళ పార్టీలో అందరినీ మళ్ళీ ఒక్క తాటి మీదకు తీసుకురావడం ఇప్పుడు అధిష్ఠానానికి తలనొప్పిగా తయారైంది. లక్నోలో పార్టీ రాష్ట్రశాఖ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆదివారం మాట్లాడుతూ... ఓట్ల బదలీ, మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఎన్నికల్లో యూపీలో బీజేపీ విజయావకాశాలు దెబ్బతిన్నాయని యోగి వ్యాఖ్యానించారు. దాంతో ఇప్పుడీ తేనెతుట్టె కదిలింది. తర్వాత డిప్యూటీ సీఎం కేశవ్‌ప్రసాద్ మౌర్య ప్రసంగిస్తూ, 'ప్రభుత్వం కన్నా పార్టీ పెద్దది. పార్టీ కన్నా ఎవరూ పెద్ద కాదు' అనేశారు. కర్రు కాల్చి వాత పెట్టిన ఈ మాటలతో రచ్చ రాజుకుంది. ఒకప్పుడు మోదీకి శిష్యవారసుడిగా పేరుబడ్డ యోగికి ఇలాంటి పరిస్థితి ఎదురవడం చిత్రమే. అయితే, అది స్వయంకృతమే. ఇటీవలి ఎన్నికల్లో కమలనాథులకు లోక్‌సభలో కావాల్సిన మెజారిటీ రాకపోవడానికి ప్రధాన కారణం - యూపీ నిరాశపరచడమే అన్నది బహిరంగ రహస్యం. 2019లో రాష్ట్రంలోని 80 సీట్లకు గాను 62 గెల్చుకున్న ఆ పార్టీ ఈసారి 33కే పరిమితమైంది. ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ - కాంగ్రెస్ కూటమి 43 గెలిచి దూసుకొచ్చింది. చివరకు రామమందిరం నిర్మించామంటూ ఊరూవాడా గొప్పలు చెప్పుకున్నా, అయోధ్య నెలకొన్న ఫైజాబాద్‌లోనూ బీజేపీ ఓడిపోయింది. మోదీ సైతం వారణాసిలో గతంలో 4.79 లక్షల ఓట్ల మెజారిటీతో నెగ్గితే, ఈసారి 1.52 లక్షల ఓట్ల తేడాతోనే బయటపడ్డారు. ఇవన్నీ యోగి ప్రతిష్ఠను దెబ్బతీసినవే. ఇప్పటి దాకా సాగిన ఆయన ఒంటెద్దుపోకడను ఇరుకునపెట్టినవే. చివరకు మిత్రపక్షాల గొంతులు సైతం పైకి లేస్తున్నాయి. 'బుల్‌డోజర్ల ప్రయోగిస్తే ఓట్లెలా వస్తాయి? ఉద్యోగ నియామకాల్లో ఓబీసీలు, ఎస్సీ, ఎస్టీల పట్ల దుర్విచక్షణ చూపడం పెద్ద తప్పు! అసలు మొన్న లోక్‌సభ ఎన్నికల్లో మాకు బీజేపీ నుంచి సహకారం లభించనే లేదు' - ఇలా యూపీలో మిత్రపక్ష నేతలే యోగి సర్కార్‌ను తప్పు పడుతుండడం గమనార్హం. మొత్తం మీద సొంత గూటిలో సమస్యలు పెరుగుతున్నాయనేది వాస్తవం. రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా చేయి దాటక ముందే బీజేపీ కేంద్ర నాయకత్వం జోక్యం చేసుకొని, కీలక నిర్ణయం తీసుకోవాలంటూ సాక్షాత్తూ ఆ పార్టీ ఎమ్మెల్యేలే బాహాటంగా అంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పదవి నుంచి యోగిని పక్కకు తప్పించవచ్చనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో మొదలైంది. దేశంలోనే అత్యంత పాపులర్ సీఎంగా నిన్న మొన్నటి సర్వేల్లోనూ ఉన్న మనిషిని పక్కనపెట్టడం పార్టీకి అంత తేలిక కాదు. ఏమంత తెలివైన పనీ కాదు. కాకపోతే, ఇది కచ్చితంగా బీజేపీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం. కీలక మంత్రులతో సహా అంతా గత హయాంకు కొనసాగింపు కేంద్ర సర్కారనే భావన కల్పిస్తున్న ఆ పార్టీ... ఎన్నికల్లో ఎదురుదెబ్బకు కారణాలు లోతుగా అధ్యయనం చేసుకోకపోతే చిక్కే! పెన్షన్ అంశం, పార్టీ కార్యకర్తల్లో పెరిగిన అసంతృప్తి, గత ఆరేళ్ళలో పదే పదే పేపర్ లీకులు, ప్రభుత్వోద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాల భర్తీ, అగ్నివీర్ల అంశం, రాజ్‌పుత్‌ల ఆగ్రహం, రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న పార్టీ నేతల ప్రకటనలు - ఇలా అనేకం యూపీలో ఎదురుగాలి వీచేలా చేశాయని పార్టీ అంతర్గత నివేదిక. మరోపక్క కరడుగట్టిన బీజేపీ భక్త ఓటరు గణం చెక్కు చెదరకున్నా - దేశాభివృద్ధికి మోదీయే దిక్కని భావించినవారు, లబ్ధిదారులు, మోదీ ఆకర్షితుల్లో తరుగుదల కాషాయధ్వజుల జోరుకు పగ్గాలు వేసినట్టు స్వతంత్ర విశ్లేషకుల మాట. ఎవరి మాట ఏదైనా అంతా సవ్యంగా ఉంది, అసలేమీ జరగలేదన్నట్టుగా ఉష్ట్రపక్షిలా వ్యవహరిస్తే నష్టం బీజేపీకే! ఎన్నికల్లో తలబొప్పి కట్టిందని ముందు గుర్తించాలి. నిత్యం కార్యకర్తలతో చర్చిస్తూ, క్షేత్రస్థాయి స్పందన తీసుకుంటూ, నిరంతరం ఎన్నికల ధోరణిలోనే ఉంటుందని పేరున్న బీజేపీ మళ్ళీ మూలా ల్లోకి వెళ్ళాలి. మోదీ నామమే తారకమంత్రమన్న మూర?త్వం మాని, కళ్ళు తెరిచి ప్రజాక్షేత్రంలోని చేదు నిజాలను విశ్లేషించాలి. పార్టీలో పరస్పర నిందారోపణల్ని మించిన మార్గమేదో అన్వేషించాలి. ముందు రోగం కనిపెడితేనే తర్వాత సరైన మందు కొనిపెట్టగలరు. బీజేపీ అధిష్ఠానం తొందర పడాల్సింది అందుకే. ఇటీవల దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్ని కల్లో 10 స్థానాల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమే గెలిచింది. అధికారపక్ష వ్యతిరేకత కనిపించడమే కాక, బీజేపీ ఓటు షేర్ తగ్గడం ఆ పార్టీకి పారాహుషార్ హెచ్చరికే. యూపీలో తాజా విజయాలతో సమాజ్‌వాదీ - కాంగ్రెస్ కూటమి సమధికోత్సాహంతో అడుగులు వేస్తోంది. ఇప్పుడు గనక బీజేపీ దిద్దుబాటు చర్యలతో, సొంత ఇంటిని చక్కబెట్టుకోకుంటే, ప్రతిపక్షం కీలకమైన యూపీలో మరింత విస్తరిస్తుంది. అప్పుడిక కమలనాథులు ఏం చేసినా చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమే!

# స్తంభించిన ప్రపంచం!




మైక్రోసాఫ్ట్ విండోస్ మొండికేయటంతో శుక్రవారం ఒక్కసారిగా అంతా అస్తవ్యస్తమైన తీరు ఐటీపై ప్రపంచం ఎంతగా ఆధారపడిందో కళ్లకు కట్టింది. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాలతోపాటు మన దేశంలోనూ అనేక సేవలకు అంతరాయం ఏర్పడింది.మ్యాక్, లైనెక్స్ ఆధారిత సేవలు యథావిధిగా పనిచేశాయి. 1872లో ఆంగ్ల రచయిత శామ్యూల్ బట్లర్ యంత్రాలకు సొంతంగా ఆలోచించే, తిరిగి తమంత తాము చేయగలిగే సామర్థ్యం వస్తే ఎలావుంటుందో చూపుతూ ఎరెవాన్ అనే వ్యంగ్య నవల రాశాడు. అది మరీ అతిగావుందని సమకాలికుల నుంచి విమర్శలొచ్చాయి. బహుశా ప్రపంచంలో అదే తొలి సైన్స్ ఫిక్షన్. ఆ కోవలో తర్వాత చాలా వచ్చాయి. సైబర్ దాడులు జరిగితే ప్రపంచం ఏమవుతుందన్న ఇతివృత్తాలతో చలనచిత్రాలు, టీవీ సీరియళ్లు వచ్చాయి. కానీ మైక్రోసాఫ్ట్ విండో స్‌కు సైబర్ నేరగాళ్లనుంచి కాకుండా అలాంటివారినుంచి రక్షిస్తామని చెప్పే ఒక సైబర్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌వల్ల సమస్యలు తలెత్తి ఇంత పని జరగటం ఒక వైచిత్రి. మైక్రోసాఫ్ట్‌కు సైబర్ సెక్యూరిటీ సేవలందించే క్రౌడ్‌స్ట్రయిక్ అనే అమెరికా సంస్థ తాను రూపొందించిన యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌ను నవీకరించి కొత్తది విడుదల చేయగానే సమస్య తలెత్తిందంటున్నారు. దీంతో మైక్రోసాఫ్ట్ రూపొందించిన ఇన్‌ట్యూన్, వన్‌నోట్, షేర్‌పాయింట్, మైక్రోసాఫ్ట్ డిఫెండర్ వంటి అనేక యాప్‌లు నిరర్థకమయ్యాయి. ఒక్కొక్కటే మళ్లీ పునరుద్ధరిస్తున్నట్టు సంస్థ ప్రకటించింది. అయితే ఈలోగా అనేక దేశాల్లో కంప్యూటర్లు ఆగిపోయాయి. రైళ్లు, విమానయాన సేవలు నిలిచి పోవటం మొదలుకొని దుకాణాల్లో చెల్లింపుల ప్రక్రియ వరకూ అన్నిటికన్నీ స్తంభించిపోయాయి. చాలాచోట్ల వాణిజ్య, వ్యాపార లావాదేవీలూ, బ్యాంకింగ్, ఆరోగ్య సేవలూ, వార్తా ప్రసారాలూ, పోలీసు వ్యవస్థలూ, మెట్రో సర్వీసులూ, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లూ నిలిచిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది సంస్థల్లో వినియోగించే టీమ్స్ సాఫ్ట్‌వేర్ సైతం ఆగిపోయింది. విమానాల్లో బోర్డింగ్ పాస్‌లు చేతితో రాసి ఇవ్వటం అందరూ మరిచి దాదాపు మూడు దశాబ్దాలవుతోంది. తాజా సమస్య అదెలా వుంటుందో ఈ తరానికి రుచి చూపింది. సమాచార సాంకేతికతలు వర్తమాన యుగంలో జీవితాన్ని వేగవంతం చేశాయి. కొన్ని శతాబ్దాలు ఇలాంటివేమీ లేకుండానే ప్రపంచం మనుగడ సాగించిందన్న సంగతినే మరిచేలా చేశాయి. అర చేతిలో ప్రపంచం మొత్తం ఇమిడిపోయింది. ఖండాంతరాల్లోని మారుమూల దేశాల్లోనివారితో సైతం ఎక్కడున్నవారైనా మాట్లాడగలిగే వెసులుబాటు అందుబాటులోకొచ్చింది. మనుష్య సంచారం అసాధ్యమనుకున్న చోటకు సైతం డ్రోన్‌లు వెళ్తున్నాయి. సాధారణ పనులు మొదలుకొని ప్రమాదం పొంచివుండే కార్యాలవరకూ రోబోలు చేస్తున్నాయి. సంక్లిష్ట సమస్యలకు చిటికెలో పరిష్కారం లభిస్తోంది. అందువల్ల ఉత్పాదకత పెరిగింది. చాలా తక్కువ వ్యవధిలో ఎక్కువ పని చేయగలిగే సామర్థ్యం మనుషుల సొంతమైంది. కావలసిన సమాచారం కోసం గూగుల్‌ని ఆశ్రయించేవారే నిమి షానికి 63 లక్షలమంది ఉన్నారంటే పరిస్థితేమిటో అర్థమవుతుంది. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా సగటు ఆయుఃప్రమాణం 52.5 సంవత్సరాలైతే ఆరోగ్యరంగ సాంకేతికతలవల్ల అది ప్రస్తుతం 72 సంవత్సరాలని ఐక్యరాజ్యసమితి నిరుడు ప్రకటించింది. సమాచార సాంకేతికతలు అనేకచోట్ల మనిషి అవసరాన్ని తగ్గించాయి. అందువల్ల కొందరి ఉద్యోగావకాశాలకు ముప్పు వచ్చిన మాట కూడా వాస్తవం. కానీ ఇదివరకెన్నడూ వినని అనేక రకాల కొత్త అవకాశాలు లభించాయి. వచ్చే ఏడాదికల్లా ప్రపంచవ్యాప్తంగా ఈ సాంకేతికతల్లో 9 కోట్ల 70 లక్షల ఉద్యోగావకాశాలుంటాయని ఒక అంచనా. అయితే ఈ సాంకేతికతల వల్ల సాంఘిక జీవనం అస్తవ్యస్తమవుతున్నదని, మనిషి ఏకాకి అవుతున్నాడని, పర్యవసానంగా సమాజంలో అమానవీయత విస్తరించిందని, వ్యక్తి గోప్యతకు ముప్పు ఏర్పడిందని, పౌరుల జీవితాల్లోకి రాజ్యం చొరబాటు ఊహకందనంత పెరిగిందని కనబడు తూనేవుంది. తప్పుడు సమాచారం వ్యాప్తిచేసి లాభపడే శక్తులున్నట్టే, దానివల్ల నష్టపోతున్నవారూ అధికంగానే ఉన్నారు. ఈ సాంకేతికతల అభివృద్ధి పరుగులో పర్యావరణానికి కలుగుతున్న హాని గురించి ఎవరూ పట్టించుకోవటం లేదు. పారిశ్రామికీకరణ తర్వాత భవిష్యత్తు స్పృహ కొరవడి అడవుల, ఇతరేతర సహజ సంపదల విధ్వంసం, పర్యవసానంగా ప్రకృతి వైపరీత్యాలు క్రమేపీ పెరిగాయనుకుంటే ఐటీ అభివృద్ధి దీన్ని మరింత వేగవంతం చేసింది. పర్యావరణ అనుకూల సుస్థిరాభివృద్ధి వైపు దృష్టి సారించాలన్న వినతులు అరణ్యరోదనే అవుతున్నాయి. పాతికేళ్ల క్రితం వై2కె సమస్యతో ప్రపంచం తలకిందులవుతుందన్న ప్రచారం జరిగింది. ఈ సమస్య పరిష్కారానికి వేల కోట్లు ఖర్చుచేయటం తప్పనిసరన్న అంచనాలు వచ్చాయి. తీరా చాలా సులభంగానే దానికి పరిష్కారం దొరికింది. నిజానికి ఆ రోజుల్లో కంప్యూటర్ల వాడకం, వాటిపై ఆధారపడటం ఇప్పటితో పోలిస్తే తక్కువనే చెప్పాలి. కానీ తరచు సైబర్ దాడులతో తల్లడిల్లే సమా చార సాంకేతిక ప్రపంచంలో తాజా ఉదంతం ఒక పెద్ద కుదుపు. అప్రమత్తంగా లేకపోతే, విడుదల చేసేముందు ఒకటికి పదిసార్లు పరీక్షించి చూసుకోనట్టయితే ఒక సాఫ్ట్‌వేర్ ఎంతటి ఉత్పాతం సృష్టించగలదో తాజా ఉదంతం ఒక హెచ్చరిక. ఇంతవరకైతే ఫర్వాలేదు. కానీ దాదాపు అన్ని దేశాల రక్షణ వ్యవస్థలూ ఐటీతో ముడిపడివున్న వర్తమానంలో పొరపాటున సాఫ్ట్‌వేర్ లోపంతో కంప్యూటర్లు తప్పుగా అర్థం చేసుకుంటే పెనుముప్పు ఏర్పడుతుంది. ఏం జరిగిందో తెలుసుకునేలోపే మారణా యుధాలు భూగోళాన్ని వల్లకాడు చేస్తాయి. ఆ విషయంలో అప్రమత్తత అవసరం.

# నాణ్యత లేని చదువు



భారతదేశంలో విద్య నాణ్యతా ప్రమాణాలు దారుణంగా దిగజారుతున్నాయని ఐక్యరాజ్య సమితి బాలల సంక్షేమ విభాగం- యునిసెఫ్ తన తాజా నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు సాధారణ కూడికలు చేయలేకపోతున్నారని, సొంత భాషలో వాడుకలో ఉన్న పదాలను సైతం రాయలేకపోతున్నారని పేర్కొంది. ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థులు నేటికి 95 మంది ఉంటే- అక్కడ విద్యను పూర్తి చేయకుండానే 49 శాతం మంది ఇంటిముఖం పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 6 - 14 సంవత్సరాల వయస్సున్న బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య గురించి 2009 నాటి విద్యాహక్కు చట్టం ఉద్ఘోషిస్తున్నా- అందరికీ విద్య అనేది ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. విద్యకు, పిల్లలకు మధ్య అంతర రేఖ అంతకంతకూ పెరగటం వెనుక అనేక సామాజిక, ఆర్థిక, భౌగోళిక కారణాలు ఉన్నాయి. ఒక్కొక్క కారణాన్ని విశ్లేషించి, అడ్డంకులను తొలగిం చటానికి, అవసరమైన చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వాలు ప్రణాళి కాబద్ధంగా పనిచేయాలి. తగిన పథకాలతో, ప్రయత్నాలతో అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి. స్వాతంత్ర్యానం తర కాలంలో కొంతలో కొంత అలాంటి ప్రయత్నం జరిగి, ప్రభుత్వ రంగంలో విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి. భోజన వసతి సదుపా యాలతో కూడిన విద్యాబోధన ఎందరో సామాన్య బాలబాలికలు విజ్ఞానవంతులు కావటానికి దోహదపడింది. జనాభా పెరుగుతున్నకొద్దీ అలాంటి వసతులను మరింతగా పెంచటానికి బదులు ఉన్న వాటిని మూత వేసే వినాశక విధానాలు ఇప్పుడు అమలవుతున్నాయి. 90వ దశకం ఆరంభంలోనే మన పాలకులు తీసుకొచ్చిన ఉదార ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, ప్రయివేటు విద్యకు పాదులు తీశాయి. తగిన సదుపాయాలు కల్పించకుండా, ఏళ్ల తరబడి ఉపాధ్యాయులను నియమించకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను పాలకులు నిర్వీర్యం చేశారు. మార్కులకు, ర్యాంకులకు, మంచి భవిష్యత్తుకూ ప్రయివేటు విద్యాసంస్థలే సమర్థవంతమైనవని ఊదరగొట్టారు. తొలుత ధనిక కుటుంబాలు, తదుపరి మధ్య తరగతి కుటుంబాలూ తమ పిల్లలను ప్రయివేటుకు తరలించటంబీ చూస్తుండగానే రెండు, మూడు ప్రయివేటు విద్యాసంస్థలు కార్పొరేటు విద్యా సామ్రాజ్యాలుగా విస్తరించటం జరిగిపోయింది! చదువంటే సైన్సు, చరిత్ర, సామాజిక శాస్త్రాలు కాదనిబీ విదేశాలకు తరలించుకుపోయే ఇంజినీరింగులు, టూరిజాలే గొప్పవని విస్తారమైన ప్రచారంతో మామూలు చదువులు మసిబారిపోయాయి! మాతృభాషలో విద్యాబోధన అభ్యాసనా వికాసానికి దోహదపడుతుందని అనేక అధ్యయనాలు, నివేదికలూ అరచి గీపెట్టినా ప్రాథమిక దశలోకే ఆంగ్లమాధ్యమం ప్రవేశించేసింది! పర్యవసానంగా ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు దిగజారిపోయాయి. అవగతానికి అవకాశం ఇవ్వని భాషా మాధ్యమం, ఇంగ్లీషు వస్తే చాలునన్న సామాజిక వాతావరణం లెక్కలు చేయడం, తప్పుల్లేకుండా రాయడం వంటి అభ్యాసాలకు గండి కొడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థల్లో స్థానిక ఉపాధ్యాయులను కాక బయటివారిని నియమించటం కూడా నష్టం చేస్తోంది. సొంత భాష, స్థానీయత లోపించటం వల్ల పాఠాలు అర్థం కాని పిల్లలు మధ్యలోనే చదువు మానేస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చాక విద్య కాషాయీకరణ పెరిగింది. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే పాఠాలను తొలగించి, సంకుచిత భావాలను ప్రేరేపించే అధ్యాయాలను జోడిస్తూ పోతోంది. బాలల్లో సహజంగా ఉరకలెత్తే తార్కిక శక్తికి ఊతమివ్వడం కాకుండా నిరర్థక భావోద్వేగాలతో బుర్రలను నింపే ప్రయత్నాలు సాగిస్తోంది. విశాల భావాలతో విలసిల్లాల్సిన విశ్వ విద్యాలయాలను కాషాయ రాజకీయాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే- యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసినట్టు ప్రాథమిక, మాధ్యమిక స్థాయుల్లోనే కాదుబీ ఉన్నత విద్యా వ్యవస్థల్లోనూ నాణ్యతా ప్రమాణాలు ఘోరంగా దిగజారిపోయే ప్రమాదం ఉంది. మేధావులు, విద్యార్థి యువజన సంఘాలు, బాధ్యతాయుతులైన పౌరులూ నాణ్యమైన విద్య కోసం గొంతెత్తాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడికక్కడ ఉపాధ్యాయ నియామకాలను జరిపి, సదుపాయాలను పెంచి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి.